www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

శనివారం, 01.06.2024, హైదరాబాద్ | సంపుటి: 2, సంచిక: 231

## తెలంగాణ తేజం పాటను ఆవిష్కరించిన కేసీఆర్




**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
జబర్దస్త్ ఫేమ్, నటుడు రాకింగ్ రాకేశ్ హీరోగా తెరకెక్కిన కేసీఆర్ (కేశవ చంద్ర రమావత్ ) సినిమాలోని తెలంగాణ తేజం పాటను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవిష్కరించారు. హైదరాబాద్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సినిమా హీరో, నిర్మాత రాకింగ్ రాకేశ్ శుక్రవారం వెళ్లి ఆయన్ను కలుసుకున్నారు. రాకింగ్ రాకేశ్‌తోపాటు, మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్, జోర్దార్ సుజాత, సింగర్లు విహ, గీత, రచయిత సంజయ్ మహేశ్‌లు కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా తెలుగు తేజం పాటను కేసీఆర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు దామోదర్‌రావు, బీఆర్ఎస్ నేతలు బోయిన్‌పల్లి వినోద్ కుమార్, సంతోశ్ కుమార్, మధుసుధనచారి, దేశపతి శ్రీనివాస్, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాఘవ పాల్గొన్నారు.

# అమరుల ఆత్మ బలిదానాలు లక్ష్యాలను సాధించాయా?

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
'నీళ్లు, నిధులు, నియామకాలు' తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన నినాదం. తెలంగాణ కోసం వివిధ రూపాల్లో పోరాడిన అందరి గొంతుల్లోనూ ప్రతిధ్వనించిన నాదం. ప్రత్యేక రాష్ట్రం వస్తే తమ భవిష్యత్ బాగుంటుందన్న ఆలోచనతో లక్షలాదిమంది విద్యార్థులు, నిరుద్యోగులు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి కొట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తమకు అవకాశాలు రావడం లేదని ప్రత్యేక రాష్ట్రమొస్తే సమస్యలు తీరిపోతాయని చాలా మంది భావించారు. భావోద్వేగాలు అదుపుతప్పి కొందరు అత్మబలిదానాలు కూడా చేసుకున్నారు. వాళ్ల కుటుంబాలకు తీరని దుఃఖం మిగిల్చారు. ఉద్యమకాలంలో ప్రత్యేక రాష్ట్ర సాధనతోనే అన్ని సమస్యలు పరిష్కారమైపోతాయనే రీతిలో ప్రచారం సాగించారు. అటు పిమ్మట అధికారంలోకి వచ్చి అమలు త్యాగాలను, ఆత్మబలిదానాలను, అమరుల కుటుంబాల సంక్షేమాన్ని ఉద్యమపార్టీ గాలికొదిలేసింది. పదేండ్ల తర్వాత గద్దముక్కు దొంగల ముఠా అరాచాకాలకు ప్రజలు చెక్ పెట్టారు. ఇప్పుడు మరోసారి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలకు సిద్ధమవుతున్న అమరుల త్యాగాల తెలంగాణలో ఆశించిన లక్ష్యాలు సాధించాయా? అని అవలోకనం చేసుకుంటే..

### దశాబ్దాల పోరాటం


తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న దేశంలో 29వ రాష్ట్రంగా ఆవిర్భవించింది. భాషా ప్రాతిపదికన 1956లో ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్‌లో ఒకప్పుడు భాగంగా ఉన్న తెలంగాణ 58 ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయింది. ఎన్నో దశాబ్దాల పోరాటం అనంతరం, వేలాది మంది అమర వీరుల త్యాగ ఫలంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. గతంలో నిజాం పాలనలో ఉన్న తెలంగాణ ప్రాంతం.. 1948 సెప్టెంబర్ 17న 'హైదరాబాద్ స్టేట్'గా భారతదేశంలో విలీనమైంది. స్టేట్స్ రీఆర్గనైజేషన్ కమిటీ సిఫార్సుల ప్రకారం.. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా.. తెలంగాణ ప్రాంతం 1956 నవంబర్ 1న ఆంధ్ర రాష్ట్రంతో కలిసి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పాటైంది.

### సుదీర్ఘ ఉద్యమం

విదర్భ, ఉత్తరాఖండ్, హరిత్‌ప్రదేశ్‌ల లాగానే సుదీర్ఘ కాలంగా ప్రత్యేక రాష్ట్రసాధన కోసం తెలంగాణ ప్రాంతంలో ఉద్యమం సాగింది. ప్రజల మధ్య చారిత్రక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక అసమానతలు, విభేదాలు, వివిధ ప్రాంతాల మధ్య నెలకొన్న భావోద్వేగాలు ఈ ఉద్యమానికి ఊపిరిలూదుతూ వచ్చాయి. అసలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోస్తాంధ్రా, రాయలసీమ, తెలంగాణ అనే పేర్లలోనే వివిధ ప్రాంతాల మధ్య వైరుధ్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ''మేమంతా తెలుగువాళ్లం'' అంటూ దాదాపు అర్ధ శతాబ్దం పాటు ఒక రాష్ట్రంగా కలిసి ఉన్నప్పటికీ, తెలుగు మాట్లాడే ప్రజల మధ్య సామాజికంగా, సాంస్కృతికంగా, భావోద్వేగాల పరంగా ఐక్యత ఏర్పడలేదు.

### మూడు దశలు కీలకం

ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రధానంగా మూడు దశలు ఉన్నాయి. 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడే సమయంలోనే వ్యతిరేక వినిపించడం మొదటి దశ. ఇక 1960లలో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం రెండోది. 1990ల తర్వాత కనిపించిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మూడో దశగా చెప్పుకోవచ్చు. ముల్కీ నిబంధనల ఉల్లంఘనతో 1960లలో తెలంగాణ ఉద్యమం ఊపందుకుంది. మూడో దశ తెలంగాణ ఉద్యమంలో చాలా కీలకమైంది. అధికారంలో సరైన వాటా ఇవ్వకపోవడం, నిధుల కేటాయింపులో వివక్ష, ప్రాంతీయ వెనకబాటుతనం ఈ మూడు అంశాలు తెలంగాణ ఉద్యమానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.



### ఆకాంక్షలను మరిచిన ఉద్యమ పార్టీ

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, తర్వాత జరిగిన రాజకీయార్థిక అభివృద్ధిని ప్రాంతీయ గుర్తింపు, అభివృద్ధి ఆకాంక్షలు, వ్యవసాయం, నీటిపారుదల రంగాల అభివృద్ధి, ఉద్యోగ కల్పన వంటి ఆకాంక్షలు ముఖ్యమైన లక్ష్యాలుగా మారాయి. తెలంగాణ ఉద్యమం అనేది ప్రజాచైతన్యం, రాజకీయ చైతన్యం అనే రెండు మూలస్థంభాల మీద నిలబడింది. ఉద్యమ నేపథ్యంతో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ప్రధాన రాజకీయ పార్టీగా ఆవిర్భవించింది. తెలంగాణ ప్రజలను చైతన్యపరచడంలో ప్రజాసంఘాలు కీలక పాత్ర పోషించాయి.

### పథకాల అమలులో డొల్లతనం

తెలంగాణ రాష్ట్రం సిద్ధించగానే వ్యవసాయ ఉత్పత్తులలో భారీ పెరుగుదల రూపంలో కనిపించి అవన్నీ నీటి బుడగలే అని తర్వాత అందరికీ అర్థమైంది. రైతుబంధు, రైతుబీమాలాంటి పథకాలు ప్రస్తుత పాలకపక్షం అన్నదాతలకు అనుకూలమన్న వాదనకు బలం చేకూరుస్తాయి. అయితే కౌలు రైతులను ఈ పథకాలలో భాగస్వాములను చేయకపోవడం, ధనికులైన రైతులను ఈ పథకం నుంచి మినహాయించకపోవడం లాంటి అంశాలు విమర్శలకు తావిచ్చాయి. కోవిడ్ -19 సృష్టించిన సంక్షోభం, లాక్‌డౌన్ సమయంలో కూడా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు అత్యధిక వ్యవసాయ ఉత్పత్తులను అందించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఆర్థిక ప్రగతిని సాధించడం కోసం మౌలిక సదుపాయాల విస్తరణపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది. హైదరాబాద్ నగరం ఐటీ రంగానికి వెన్నెముక కాగా, వీటితోపాటు ఫార్మా, టెక్స్‌టైల్ సిటీలు పారిశ్రామికాభివృద్ధికి చోదకాలుగా మారాయి. మిగతా 2లో



## తుది దశ పోలింగ్‌కు సర్వం సిద్ధం

- 8 రాష్ట్రాల్లోని 57 నియోజకవర్గాల్లో పోలింగ్
- పోటీలో 904 మంది అభ్యర్థులు
- బీజేపీ '400 పార్'కు బెంగాల్ టెస్ట్
- అందరి చూపు వారణాసిపైనే

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
.లోక్‌సభ ఎన్నికల ఏడోది, చివరివిడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. జూన్ 1న 8రాష్ట్రాల్లోని 57 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. ఇందులో ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్‌లో 13 చొప్పున స్థానాలు ఉన్నాయి. బంగాల్‌లో 9, బిహార్ 8, ఒడిశా 6, హిమాచల్ ప్రదేశ్ 4, ఝార్ఖండ్ 3, కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్‌లోని ఒకచోట పోలింగ్ జరగనుంది. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే ఓటింగ్ సాయంత్రం 6గంటలకు ముగియనుంది. ఏడోవిడత ఎన్నికల బరిలో వివిధపార్టీల తరపున 904మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పంజాబ్‌లో అత్యధికంగా 328మంది, ఆ తర్వాత వరుసగా యూపీలో 144 మంది, బిహార్ 134, ఒడిశా 66, ఝార్ఖండ్ 52, హిమాచల్ 37, చండీగఢ్‌లో మిగతా 2లో

## రాష్ట్ర చిహ్నంపై కాకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

### రేవంత్‌రెడ్డికి సీపీఐ నారాయణ సూచన

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా రూపొందించడం అభినందనీయమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. అయితే రాష్ట్ర చిహ్నం మార్చకపోవడమే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర చిహ్నం జోలికి వెళ్లకుండా.. రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిపెట్టాలని సూచించారు. హైదరాబాద్‌లో శుక్రవారం మిగతా 2లో



## జూన్ 5 లోపు రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు

### వాతావరణ శాఖ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
జూన్ 5లోపు రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు కేరళ, ఈశాన్య రాష్ట్రాల్లో విస్తరించాయని ఐఎండీ తెలిపింది. ప్రీ మాన్‌సూన్ వల్ల మరో 2, 3 రోజులు రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని వెల్లడించింది. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలు సెగలు కక్కుతున్నాయి. వాయువ్య ప్రాంతాల



నుంచి వీస్తున్న ఉష్ణగాలుల ప్రభావం నేరుగా రాష్ట్రంపై పడటంతో తీవ్రస్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి. పగటి, మిగతా 2లో

## మూడు లక్షలు ఇవ్వండి కేసు కొట్టేయించుకోండి

- ల్యాండ్ కేసు విషయంలో ఇరికిన సీఐ, ఎస్ఐ
- 3 లక్షల లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ కుషాయిగూడ సీఐ వీరాస్వామి, ఎస్ఐ సయ్యద్ షఫి

**కుషాయిగూడ, విశాలభారతి:**
మూడు లక్షలు ఇస్తే కేసు కొట్టేస్తామని ఇరుకున పడ్డారు ఓ సీఐ, ఎస్ఐ. ఈ ఘటన కుషాయిగూడ పీఎస్ పరిధిలో శుక్రవారం జరిగింది. రాచకొండ కమీషనరేట్ పరిధిలోని మిగతా 2లో



## మోదీ నాన్-స్టాప్ మెడిటేషన్

- 45 గంటలు భోజనం బంద్
- ద్రవాహారం మాత్రమే తీసుకుంటున్న మోడీ
- గురువారం రాత్రి మొదలైంది శనివారం ముగుస్తుంది
- జపమాలతో ప్రధాని మోడీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
131ఏళ్ల క్రితం స్వామి వివేకానంద ధ్యానం చేసిన ప్రదేశంలోనే ప్రధాని నరేంద్ర మోదీ 45 గంటల సుదీర్ఘ ధ్యాన ప్రక్రియ చేపట్టారు. గురువారం రాత్రి మొదలైన ఈ ధ్యానం శనివారం సాయంత్రం వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ఆయన మౌనంగా ఉంటారు. ప్రధాని మోదీ కాషాయ దుస్తులు ధరించి ధ్యానం చేస్తున్న దృశ్యాలను భారతీయ జనతా పార్టీ ఎక్స్ ద్వారా ప్రజలతో షేర్ చేసుకుంది.ధ్యాన ప్రక్రియలో భాగంగా శుక్రవారం సూర్యోదయాన సూర్యుడికి నీటితో అర్ఘ్యం సమర్పించారు. అనంతరం సూర్యనమస్కారం చేశారు. వివేకానంద స్మారక ప్రాంగణంలో ప్రధాని మోదీ కలియతిరిగారు. చేతిలో జపమాల పట్టుకుని జపం చేసుకుంటూ అడుగులు వేశారు. ఆ తర్వాత మళ్లీ ధ్యాన మండపంలో కూర్చుని ధ్యానంలో నిమగ్నమయ్యారు. కాషాయ చొక్కా, శాలువా, ధోతీ ధరించి మెడిటేషన్ చేస్తున్నప్రధాని మోదీ చిత్రాలను బీజేపీ పోస్టు చేసింది. ఆ ఫొటోలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మెడిటేషన్ సమయంలో ప్రధాని మోదీ కేవలం ద్రవాహారం మాత్రమే తీసుకుంటారు. గురువారం రాత్రి నుంచి ప్రారంభించిన మిగతా 2లో



## పేదలు V/S ధనికుల మధ్యే లోక్ సభ ఎన్నికలు

- దేశవ్యాప్తంగా కూటమివైపే మూడ్
- ఈసారి బీజేపీకి, ప్రధాని నరేంద్ర మోదీకి ఎలాంటి వేవ్ లేదు
- బీజేపీ వైఖరి నియంతృత్వ ధోరణి
- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
లోక్ సభ ఎన్నికలను హస్తం పార్టీ పేదలు వర్సెస్ ధనికులుగా భావించిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇండియా కూటమికి మూడ్ అనుకూలంగా ఉందని అభిప్రాయపడ్డారు. సార్వత్రిక ఎన్నికల్లో 'ఇండియా' కూటమి సంపూర్ణ మెజార్టీ సాధించి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిహార్, ఉత్తర్రప్రదేశ్, మహారాష్ట్రలో బీజేపీ చాలా సీట్లు కోల్పోతుందని అంచనా వేశారు. క్షేత్ర స్థాయిలో ఈసారి బీజేపీకి గానీ, ప్రధాని నరేంద్ర మోదీకి గానీ ఎలాంటి వేవ్ లేదని పేర్కొన్నారు. ప్రముఖ వార్తా సంస్థ పీటీఐకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేసీ వేణుగోపాల్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "ఇండియా కూటమికి లోక్సభ ఎన్నికల్లో మెజార్టీ వస్తే ప్రధానమంత్రి అభ్యర్థిని ఎటువంటి ఆలస్యం చేయకుండా నిర్ణయిస్తాం. ఈ సార్వత్రిక ఎన్నికల్లో పారదర్శకత లోపించింది. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలంటే ఈసీ తటస్థంగా, రిఫరీగా ఉండాలి. సమాజంలో మత విభజన కోసం అధికార బీజేపీ కథనాలు సృష్టించింది. ఈ ఎన్నికల్లో బీజేపీ వైఖరి పూర్తిగా నియంతృత్వ ధోరణిలో ఉంది. ఈ ఎన్నికల్లో ప్రజా సమస్యలపైనే పోరాడాలని కాంగ్రెస్ పార్టీ గట్టి నిర్ణయం తీసుకుంది. అందుకే ఈ ఎన్నికలను హస్తం పార్టీ పేదలు వర్సెస్ ధనికులుగా భావించింది. దేశంలో ఎక్కడికి వెళ్లినా ఇండియా కూటమికి అనుకూలంగా మూడ్ ఉంది. యూపీ, బిహార్, రాజస్థాన్, హరియాణా, కర్ణాటకలో ఈ ఎన్నికల్లో బీజేపీకి సీట్లు భారీగా తగ్గుతాయి. అసోంలో కూడా ఇండియా కూటమికి సానుకూల ఫలితాలు వస్తాయి" అని కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు.

### 'ఏకపక్ష నిర్ణయాలు తీసుకోం'

ఇండియా కూటమిలో కాంగ్రెస్ అతిపెద్ద పార్టీ అయినప్పటికీ ప్రధాని అభ్యర్థి ఎంపికలో ఎటువంటి ఏకపక్ష నిర్ణయం తీసుకోమని కేసీ వేణుగోపాల్ తెలిపారు. ప్రతిపక్ష నాయకులను జైల్లో పెట్టడం, పార్టీ ఖాతాలను స్తంభింపజేయడం వంటి చర్యలకు బీజేపీ పాల్పడిందని ఆరోపించారు. ముస్లింలకు



కాంగ్రెస్ రిజర్వేషన్లు కల్పిస్తుందన్న మోదీ వాదనను కొట్టిపారేశారు.

# అమరుల ఆత్మబలిదానాలు లక్ష్యాలను సాధించాయా?

**మొదటిపేజీ తరువాయి**

ఉద్యమ సమయంలో ఉపాధి అవకాశాలపై యువత పెట్టుకున్న అంచనాలకు, ఇప్పుడున్న అవకాశాలకు పొంతన కుదరడం లేదు. నయా ఉదారవాద విధానాల వల్ల ప్రభుత్వ రంగంలో ఉద్యోగాల కల్పన తగ్గిపోయినా, ప్రైవేటు రంగంలో వాటి సంఖ్య పెరగాల్సి ఉంది. కానీ సేవారంగం అనుకున్నంతగా విస్తరించలేదన్నది గమనించాలి. అంటే తెలంగాణను నిరుద్యోగ సమస్య ఇంకా వెంటాడుతూనే ఉందన్నమాట.

### పాలకులకు చేదయిన ప్రజాసంఘాలు

ప్రజాసంఘాలను పక్కనబెట్టడం అనేది తెలంగాణ రాజకీయాలలో ఒక వైరుధ్యమైన కోణం. రాజకీయ పార్టీలకు అతీతంగా సమాజంలోని మేధావులు, విద్యావంతులు, సాంస్కృతిక సంఘాలు తెలంగాణ ఆవిర్భావం కోసం తమవంతుగా కృషి చేశాయి. ప్రజలను కదిలించి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ వేడిని రగిలించాయి. ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం, కుల, మత, వర్గ విభేదాలను రూపుమాపి అందరినీ ఉద్యమం అనే గొడుగు కిందికి తీసుకురావడంలో ప్రజాసంఘాల పాత్ర ఎనలేనిది. ప్రజాస్వామ్యయుతంగా ఉద్యమాన్ని ముందుకు నడిపించడం, ఎజెండాను సైతం రూపొందించడంలో ప్రజాసంఘాలు కీలకపాత్ర పోషించాయి. కానీ ఆ తర్వాత ఏం జరిగింది? రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఈ ప్రజాసంఘాలు చిన్నచూపుకు గురయ్యాయి. ఆదర్శ ప్రజాస్వామిక రాజ్యంగా అవతరించాలని కన్నకలలు ఎన్నికల రాజకీయాలలో కొట్టుకుపోయాయి.

### కుప్పకూలిన విద్యారంగం

విద్యారంగంలో ఇప్పుడు తెలంగాణ ప్రాంతం వెనకబడి ఉంది. విద్యపై దృష్టిసారించి దీర్ఘకాలిక ప్రణాళికలు రచించకపోతే తిరోగమనం తప్పదు. విద్యారంగంలో ముఖ్యంగా ఉన్నత విద్యపై నిర్లక్ష్యం సమీప భవిష్యత్తులో అభివృద్ధికి పెద్ద అవరోధంగా మారే ప్రమాదం ఉంది. విద్యావకాశాలను కల్పించకపోవడం, మెరుగుపరచకపోవడం వల్ల బంగారు తెలంగాణ లక్ష్యం దెబ్బతిన్నది. ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ప్రోత్సాహం తెలంగాణకు దిశానిర్దేశం లేకుండా చేసాయి. ఆరు వసంతాల తెలంగాణలో ఇప్పటి వరకు ఇచ్చిన హామీలు, చేసిన పనులు, ప్రజల ఆకాంక్షలు, లక్ష్యాలను ఒకసారి అవలోకనం చేసుకుంటే ప్రధాన అంశాలపై గత పాలకుల నిర్లక్ష్యం స్పష్టం కనిపిస్తుంది.

# మూడు లక్షలు ఇవ్వండి కేసు కొట్టేయించుకోండి

**మొదటిపేజీ తరువాయి**



కుషాయిగూడ పీఎస్ పరిధిలో జరిగిన ఈ ఏసీబి రైడ్ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. రంగారెడ్డి ఏసీబి డీసిపి ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ల్యాండ్ కేసు విషయంలో తమను పోలీసులు భారీ ఎత్తున లంచం డిమాండ్ చేస్తున్నారని ఏసీబి అధికారులకు కంప్లైంట్ చేశాడు ఓ వ్యక్తి. ఫిర్యాదు అందుకున్న అధికారులు మాటు వేసి పోలీసుల మధ్యవర్తి లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డాడు. అతనిని అదుపులోకి తీసుకున్న ఏసీబి అధికారులకు కంగు తినే విషయాలు తెలిశాయి. వివరాలు చూస్తే.. కుషాయిగూడ పీఎస్ పరిధిలోని చక్రీపురంలోని ఓ ల్యాండ్ విషయంలో ఇద్దరు వ్యక్తులు గొడవ పడి పోలీసులకు ఏప్రిల్ 19న కంప్లైంట్ చేశారు. అయితే నమోదైన కేసును కొట్టివేయాలని అదే ఏరియాకు చెందిన సింగిరెడ్డి భరత్ రెడ్డి అనే వ్యక్తి తన కేసు కొట్టేయాలని అడిగాడు. దానికి ఎస్ఐ షఫి కుషాయిగూడకు చెందిన ఉపేందర్ అనే వ్యక్తిని మధ్యవర్తిగా ఉంచి, ఇతను వస్తాడు, అతనికి 3 లక్షలకు తక్కువ కాకుండా ఇచ్చి పంపండని చెప్పాడు ఎస్ఐ షఫి. మిమ్మల్ని ఎలా నమ్మాలి, తరువాత సీఐ వీరాస్వామికి తెలిస్తే ఎలా అని అడిగాడు భరత్ రెడ్డి. అలా ఏమీ కాదు, సీఐకి కూడా ఇవ్వాల్సిందే, లేక పోతే కేసు ఎలా కొట్టివేస్తారు, అదంతా మేము చూసుకుంటామని హామీ ఇచ్చాడు. ఆ విషయంపై నమ్మకంలేని భరత్ రెడ్డి ఏమి చేయాలో పాలుపోక ఏసీబి అధికారులను ఆశ్రయించి, కంప్లైంట్ చేశాడు. ఫిర్యాదు అందుకున్న ఏసీబి అధికారులు శుక్రవారం మాటు వేసి మధ్యవర్తి అయిన ఉపేందర్ డబ్బులు తీసుకుంటుండగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కుషాయిగూడ పీఎస్కు తరలించి సీఐ వీరాస్వామిని, ఎస్ఐ సయ్యద్ షఫిలను విచారించారు. విచారణలో నిజమని తేలిందని, సీఐ, ఎస్ఐ నివాసాలలో సోదాలు చేస్తున్నామని, పూర్తి విచారణ అనంతరం వారిని కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబి డీసిపి ఆనంద్ తెలిపారు.

# తుది దశ పోలింగ్‌కు సర్వం సిద్ధం

**మొదటిపేజీ తరువాయి**

19 మంది అభ్యర్థులు తమ అదృష్టం పరీక్షించుకుంటున్నారు.ఏడువిడత లోకసభ ఎన్నికల్లో ముఖ్యంగా ఐదు స్థానాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అందులో మొదటిది ప్రధాని నరేంద్రమోదీ పోటీ చేస్తున్న వారణాసి. ఆయన ప్రత్యర్థిగా కాంగ్రెస్ తరపున అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లో వారణాసి నుంచి రెండుసార్లు విజయం సాధించిన మోదీ, ఇప్పుడు మూడోసారి జయకేతనం ఎగురవేసి హ్యాట్రిక్ సాధించాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్‌రాయ్ 2012లో బీజేపీకి రాజీనామా చేసి హస్తం గూటికి చేరారు. ఉత్తర్‌ప్రదేశ్ గోరఖ్‌పుర్‌లో సినీనటుల మధ్య పోటీ నెలకొంది. బీజేపీ తరపున భోజ్‌పురీ నటుడు రవికిషన్, నటి కాజల్ నిషాద్ సమాజ్‌వాదీ పార్టీ నుంచి బరిలో నిలిచారు.



# ట్యాపింగ్ తెలంగాణకే పరిమితం కాదు

- ఇతర రాష్ట్రాల్లోనూ కేసీఆర్ వేలు పెట్టాడు
- బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కేవలం తెలంగాణకే పరిమితం కాలేదని, దేశంలోని ఇతర రాష్ట్రాల్లో, రక్షణపరమైన ఒప్పందాల్లోనూ మాజీ సీఎం కేసీఆర్ వేలు పెట్టాడని తెలుతోందని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సంచలన వ్యాఖ్యాలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలనే డిమాండ్ తో శుక్రవారం ఇందిరా పార్క్ వద్ద బీజేపీ నేతలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పాయల్ శంకర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ వి ఆరోపణలు తప్ప చర్యలు ఉండవని అసెంబ్లీలోనే తాము చెప్పామని, పేపర్ల లీకేజీ విషయంలో కూడా కాంగ్రెస్ ఎలాంటి చర్యలు తీసుకోలేనే విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కేసీఆర్ లక్కీ నంబర్ 6 అయితే కాంగ్రెస్ ఇచ్చింది కూడా 6 గ్యారెంటీలేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్.. ఏకంగా హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేసిందని ఆయన పేర్కొన్నారు. రైతులు, ప్రజల్లో ఆక్రోశం నుంచి తప్పించుకునేందుకు ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై లీకులు మాత్రమే ఇస్తున్నారని, ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలకు శిక్ష పడాలంటే సీబీఐ విచారణ జరిపించాలని, సీబీఐకి అప్పగించేలా తీర్మానం చేయాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్‌ను డిజాల్వ్ చేయాలి

- ఎన్నికల కమిషన్ కు లేఖ రాస్తా
- కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిన బీఆర్ఎస్ ను డిజాల్వ్ చేయాలని ఎన్నికల కమిషన్‌కు లేఖ రాస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇలాంటి కుటుంబ పార్టీలు ఉండకూడదని ఆయన మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలనే డిమాండ్ తో శుక్రవారం ఇందిరాపార్క్ వద్ద బీజేపీ నేతలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఒకే కుటుంబం నుంచి ఐదారుగురు పాలించిన ఘటన తెలంగాణలోనే జరిగిందని ఆయన పేర్కొన్నారు. 2017 కంటే ముందు నుంచే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆయన తెలిపారు. 2018లో బీఆర్ఎస్ ఓడిపోతుందనే భయంతో ఎంతో మందిని హింసించారని కొండా తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో సీఎం రేవంత్ రెడ్డి కూడా బాధితుడేనని ఆయన వెల్లడించారు. ఈ కేసులో నిందితులను శిక్షంచకపోతే బీఆర్ఎస్, కాంగ్రెస్ కు మధ్య ఒప్పందం ఉందని ప్రజలకు అర్థమవుతుందన్నారు. బీఆర్ఎస్.. వ్యాపారులను హింసించి డబ్బు వసూలు చేసిందని విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపణలు చేశారు. టెలిగ్రాఫ్ యాక్ట్‌తో పాటు ఇతర చట్టాల కేసు నమోదుచేయాలని కొండా డిమాండ్ చేశారు. గతంలో తమపై బురదజల్లారని, ఇప్పుడు ప్రజలు చూస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పై చర్యలు తీసుకోకుంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.



# ప్రజ్వల్ రేవణ్ణకు ఆరు రోజుల ఎస్ఐటీ కస్టడీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

అశ్లీల వీడియోల కేసులో జేడీఎస్ సస్పెండెడ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు కర్ణాటకలోని దిగువ న్యాయస్థానం జూన్ ఆరో తేదీ వరకూ స్పెషల్ ఇన్వెస్ట్‌గేషన్ టీం (ఎస్ఐటీ) కస్టడీ విధించింది. తన ఇంటి పని సహాయకురాలిపై లైంగిక వేధింపులు, నేరపూరిత బెదిరింపులకు పాల్పడిన కేసులో ప్రజ్వల్ రేవణ్ణను.. విమానంలో విదేశాల నుంచి బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న వెంటనే పోలీసు అధికారులు అరెస్ట్ చేసి సీఐడీ ఆఫీసుకు తరలించారు. డిప్లమాటిక్ పాస్ పోర్ట్‌పై జర్మనీ రాజధాని బెర్లిన్‌కు వెళ్లిన నెల రోజుల తర్వాత ప్రజ్వల్ రేవణ్ణ తిరిగి స్వదేశానికి చేరుకున్నారు. బెంగళూరు విమానాశ్రయంలో విమానం దిగిన వెంటనే ఆయన్ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.మాజీ ప్రధాని, జేడీఎస్ అధినేత హెచ్డీ దేవెగౌడ మనుమడు ప్రజ్వల్ రేవణ్ణ (33) నెల రోజుల పాటు దర్యాప్తు అధికారులు జారీ చేసిన సమన్లను తప్పించుకున్నారు. హసన్ లోక్‌సభ స్థానం నుంచి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. బెంగళూరు విమానాశ్రయానికి రాగానే అరెస్ట్ చేసేందుకు వీలుగా మహిళా పోలీసుల టీంకు ఆదేశాలు జారీ చేసింది. ఇదే కేసులో అనుమానితులుగా ఉన్న నవీన్ గౌడ, చేతన్ లను అంతకుముందే సీఐటీ పోలీసు అధికారులు అరెస్ట్ చేశారు. అయితే వారు తమకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రజ్వల్ రేవణ్ణ నుంచి మహిళను లైంగిక వేధింపులకు పాల్పడిన వీడియోలు గల పెన్ డ్రైవ్‌లను నవీన్ గౌడ, చేతన్ గౌడ పంపిణీ చేశారన్న కేసులో వారిని అరెస్ట్ చేశారని పోలీసు వర్గాలు తెలిపాయి

# మోదీ నాన్-స్టాప్ మెడిటేషన్



**మొదటిపేజీ తరువాయి**

ధ్యానం జూన్ ఒకటో తేదీ సాయంత్రం ముగుస్తుంది. అప్పటివరకు కొబ్బరి నీళ్లు, ద్రాక్షరసం మాత్రమే తీసుకుంటారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార గడువు ముగిసిన వెంటనే పంజాబ్ నుంచి వెనుదిరిగిన ప్రధాని మోదీ గురువారం తమిళనాడులోని భగవతి అమ్మన్ ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. అనంతరం ఓ పడవలో బయలుదేరి సముద్రం మధ్యలో ఉన్న శిలాస్మారకాన్ని చేరుకొని రామకృష్ణ పరమహంస, మాతా శారదాదేవి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. వివేకానందుడి విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించాక ధ్యానం చేపట్టారు.

### 2014, 2019లో అక్కడ!

ప్రధాని మోదీ లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత ఆధ్యాత్మిక పర్యటనలకు శ్రీకారం చుట్టటం 2014 నుంచి మొదలైంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా



రెండునెలలు ఊపిరిసలపని షెడ్యూల్‌తో అలసిపోయిన ఆయన ధ్యానం చేయటం ద్వారా ఉపశమనం పొందుతుంటారు. 2014 ఎన్నికల అనంతరం తొలిసారి శివాజీకి చెందిన ప్రతాప్‌గఢ్ కోటలో గడిపారు. 2019 ఎన్నికల తర్వాత కేదార్‌నాథ్ ఆలయ గుహల్లో ధ్యానం చేశారు. ఇప్పుడు కన్యాకుమారిలోని స్వామి వివేకానంద శిలాస్మారకం వద్ద ధ్యానం చేపట్టారు.

# బీఆర్ఎస్ ది నయీం తరహా పాలన

- సొంత అల్లుడి ఫోన్ ట్యాప్ చేశారు
- బూర నర్సయ్య గౌడ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ పదేండ్ల పాటు నయీం తరహా పాలనను తెలంగాణలో కొనసాగించిందని భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ విమర్శలు చేశారు. సొంత కుటుంబీకుల ఫోన్లు కూడా ట్యాప్ చేయించారని, సొంత అల్లుడి ఫోన్ కూడా ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలనే డిమాండ్ తో శుక్రవారం ఇందిరాపార్క్ వద్ద బీజేపీ నేతలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బూర మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో వ్యాపారులను బెదిరించి చిత్రహింసలు పెట్టారని, ఫోన్ ట్యాపింగ్ వల్ల సెలబ్రెటీ దంపతుల పెండ్లి పెటాకులైందన్నారు. ట్యాపింగ్ పై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేసి, అధికారంలోకి వచ్చాక సైలెంట్ అయ్యారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పై కేసులు పెడితే ఆయన పని ఖతమని సోనియా గాంధీ ఆయన్ను బెదిరించిందని బూర నర్సయ్య గౌడ్ వ్యాఖ్యా



నించారు. అందుకే ఇటీవల ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి ముఖం చిన్నగా చేసుకుని వచ్చాడని ఎద్దేవా చేశారు. ట్యాపింగ్ సూత్రధారులపై చర్యలు తీసుకోవాలని బూర డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కండ్లు తెరిపించేందుకే ఈ ధర్నా చేపట్టినట్లు తెలిపారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే బీఎల్ సంతోష్‌పై బీఆర్ఎస్ నేతల కేసు పెట్టించారని ఆయన విమర్శలు చేశారు. కాంగ్రెస్ కు ప్రజాస్వామ్య విలువలపై నమ్మకం ఉంటే వెంటనే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్.. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి హడావుడి చేస్తోందని చురకలంటించారు. కాంగ్రెస్ గ్యాబ్లింగ్ చేసి తెలంగాణ, కర్ణాటకలో అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్ర చిహ్నంపై కాకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

**మొదటిపేజీ తరువాయి**

నిర్వహించిన ఓ కార్యక్రమంలో సీపీఐ నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర గీతం కంపోజ్ చేయానికి కీరవాణిని మ్యూజిక్ డైరెక్టర్‌గా పెడితే తప్పేంటని ప్రశ్నించారు. కళలకు ప్రాంతీయ భేదాలు ఉండవని.. హద్దులు గీయడం సరికాదని అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ ధ్యానం చేయడమంటే కన్యాకుమారిని కలుషితం చేయడమే అని విమర్శించారు.ఏపీ పాలిటిక్స్‌పై కూడా సీపీఐ నారాయణ స్పందించారు. ఏపీలో వైసీపీ గెలిచే అవకాశాలు లేవని జోస్యం చెప్పారు. కావాలనే విశాఖలో ప్రమాణస్వీకారం అంటూ వైసీపీ నేతలు హడావుడి చేస్తున్నారని అన్నారు. కౌంటింగ్ గురించి కూడా వైసీపీ నేతలు రెచ్చగట్టే మాటలు మాట్లాడుతున్నారని.. దాన్ని బట్టే వైసీపీ ఓడిపోతుందని తెలుస్తోందని తెలిపారు. కేంద్రంలో మోదీ నేతృత్వంలోని బీజేపీ అధికారంలోకి రాకపోతే టీడీపీ అధినేత చంద్రబాబు ఇండియా కూటమితో జత కట్టాలని కోరుకుంటున్నా అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# జూన్ 5లోపు రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు


**మొదటిపేజీ తరువాయి**

రాత్రి పూట ఉష్ణోగ్రతలు తారాస్థాయికి చేరాయి. తేమలేని పొడిగాలుల కారణంగా ఎండ తీవ్రత బాగా పెరిగింది. అన్నిచోట్లా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటి నమోదు అవుతున్నాయి. అత్యధికంగా వినుకొండలో 46 డిగ్రీలు నమోదుకాగా ప్రకాశం జిల్లా పుల్లల చెరువులో 45.4 డిగ్రీలు, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో 45.3 డిగ్రీలు, గుంటూరు జిల్లా తుళ్లూరు, ఫిరంగపురంలో 45 డిగ్రీలు నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 69 మండలాల్లో తీవ్రమైన వడగాలులు వీచినట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. శనివారం కోస్తాంధ్రలోని 58కి పైగా మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశమున్నట్లు వెల్లడించింది. అలానే మరికొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది.

# ప్రైవేట్ పాఠశాలల్లో యూనిఫామ్, షూ, బెల్టులను అమ్మరాదు

**హైదరాబాద్ డీఈవో**
**విద్దాల భారతి**

ప్రైవేట్ పాఠశాలల్లో యూనిఫామ్, షూ, బెల్టులను అమ్మరాదని హైదరాబాద్ డీఈవో తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ ఈఓలు, డిప్యూటీ స్కూల్ ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర సిలబస్ సహా సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ పుస్తకాలను స్కూళ్లలో విక్రయం చేయరాదని కోర్టు ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో పుస్తకాలు, నోట్ బుక్స్, స్టేషనరీ అమ్మకాలు నిషేధించామని స్పష్టం చేశారు. ఈ విషయంలో మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి పాఠశాలలను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని డిప్యూటీ ఈవోలను ఆదేశించారు. నిబంధనలు పాటించని పాఠశాలలను గుర్తించి, తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు





# కొండగట్టుకు బయలుదేరిన స్వాములు

**సైదాపూర్, విశాల భారతి** మండలంలోని సోమారం, రాయికల్, బొమ్మకల్, ఘనపూర్ తదితర గ్రామాల నుండి హనుమాన్ మాల వేసుకున్న స్వాములు రాజబాబు గురుస్వామి ఆధ్వర్యంలో గ్రామాలలోని ఆంజనేయస్వాములు తెల్లవారుజామున స్వామికి అభిషేకం చేసి గ్రామంలోని అందరూ బాగుండాలని పంటలు బాగా పండాలని పూజలు చేశారు. తెలంగాణలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాల్లో ఒకటి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం. భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ సుమారు 600 సంవత్సరాల క్రితం వెలిసాడు స్వామి. ఐతే ఇక్కడ ప్రత్యేకత హనుమాన్ మాల దీక్ష, హనుమాన్ దీక్ష తీసుకొన్నవారు మండల కాలం దీక్షను కఠిన నియమాలు పాటిస్తూ ఉంటారు. మాల విరమణ చేయాలంటే అంజన్న భక్తులు తమ స్వగ్రామముల నుండి ఎక్కువగా మాల విరమణ కోసం కొండగట్టుకు చేరుకొని అక్కడ స్వామి వారిని దర్శించుకొని మాల విరమణ చేస్తారు. కొండగట్టుకు బయలుదేరిన వారిలో పెరుమాండ్ల రాజబాబు, భరద్వాజ, మొగిలి గట్టయ్య, శివమణి, ఆదిత్య, అగస్త్య, కార్తీకు,హరీష్, కౌశిక్ తదితరులు స్వాములు పాల్గొన్నారు.

# నాసిరకమైన విత్తనాలు విక్రయిస్తే కఠినమైన చర్యలు



**వనపర్తి విశాల భారతి:** వర్షాకాలం సాగుకు అవసరమైన నాణ్యమైన పత్తి, వరి విత్తనాలు డీలర్ల దగ్గర అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందనవసరం లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శుక్రవారం కొత్తకోట మండల కేంద్రంలోని మన గ్రోమోర్, ఆత్మకూరు మండల కేంద్రంలోని అగ్రి రైతు సేవ కేంద్రం, జై కిసాన్ దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దుకాణాల్లో విత్తనాలు, ఎరువుల నిల్వలు, అమ్ముడు అయిన వాటి రికార్డులను పరిశీలించారు. జిల్లాకు 14,350 పత్తి విత్తనాల పాకెట్స్ రాగా, అందులో ఇప్పటివరకు కేవలం 2,512 అమ్ముడయ్యాయని తెలిపారు. విత్తనాలకు సంబంధించి ఎక్కడైనా కొరత ఉంటే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్ 08545 233525 కి కాల్ చేయమని సూచించారు. కంట్రోల్ రూమ్ లో స్టాక్ పోసిషన్ వివరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా అధికారులకు సూచించారు. విత్తనాల విషయంలో రైతులను మోసం చేసే ఘటనలు చోటుచేసుకోకుండా మండలాల వారీగా తనిఖీ వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**ప్రభుత్వ బడుల్లో మరమ్మత్తుల పరిశీలన**

ప్రభుత్వ బడుల్లో పిల్లలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఆత్మకూరు మండలకేంద్రంలోని వడ్డెగేరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జడ్పీ హెచ్ఎస్ ఉర్దూ పాఠశాల ను సందర్శించారు. బడుల్లో మరమ్మత్తు పనులు వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పనుల నిర్వహణలో ఎక్కడా అలసత్వానికి తావివ్వకూడదని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి డి చంద్రశేఖర్, కొత్తకోట ఏడిఏ దామోదర్, ఆత్మకూరు తహసీల్దార్ రాజు, ఎం.ఈ.ఓ భాస్కర్, ఎం.పీ.ఓ నర్సింగ్ రావు, ఎం.పీ.డి.ఓ సుజాత, ఏ.ఈ.ఓ మహేశ్వరి, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# వేల్పూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా పోలీస్ కమిషనర్

**బాల్కొండ, విశాల భారతి**: బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తనిఖీలు చేశారు. పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితులు,సాదకబాదలును అడిగి తెలుసుకున్నారు. సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యాక్రమంలో ఐ.పి.యస్ లు శేషాద్రిని రెడ్డి,చైతన్య రెడ్డి,ఆర్మూర్ డివిజన్ ఎ.సి.పి బస్వా రెడ్డి,ఆర్మూర్ రూరల్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ శ్రీధర్ రెడ్డి,వేల్పూర్ ఎస్సై వినయ్, సిబ్బంది పాల్గొన్నారు.






# మీ సేవా కేంద్రాలను తనిఖీ చేసిన తహసీల్దార్

**పాలకుర్తి, విశాలభారతి:** మండల కేంద్రంలోని మీ సేవా కేంద్రాలను పాలకుర్తి తహసీల్దార్ వెంకటేశం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల్లో అందుతున్న సేవలపై వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రేటు కంటే వినియోగదారుల నుంచి ఎక్కువ డబ్బు వసూలు చేస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. వినియోగదారుల అవసరాలకు తగ్గట్టుగా నడుచుకోవాలని, ఆన్లైన్ సమస్యలు లేదా ఇంకా ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే తనను సంప్రదించాలని మీ సేవా సెంటర్ నిర్వాహకులకు సూచించారు. మీ సేవా కేంద్రాలకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలన్నారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ రాకేశ్ తో పాటు ఇతర అధికారులు ఉన్నారు.



# ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలి

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

**నడిగూడెం విశాలభారతి:** రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని కరివిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన చిత్తలూరి వేంకటేశ్వరరావుకు వారి స్వగృహం అమీనాబాధలో ఏర్పాటు చేసిన పదవి విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, నడిగూడెం మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ లు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించి మేమోంటో అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని ఉపాధ్యాయు వృత్తికి సమాజంలో ఎంతో గౌరవం ఉందని అలాంటి వృత్తిలో నీతి నిజాయితీగా పనిచేసిన చిత్తలూరి వెంకటేశ్వరరావు ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తిని అని ఆయన సేవలను కొనియాడారు. సన్మాన కార్యక్రమంలో నడిగూడెం యూటియఫ్ మండల ఉపాద్యాక్షుడు పట్ల శ్రీధర్ , మండల ఆడిట్ కమిటీ కన్వీనర్ మల్లెపల్లి శేఖర్,రామాపురం ప్రధానోపాధ్యాయులు రామదాసు,సీనీయర్ సభ్యులు ముదిగొండ శ్రీను,పవన్ కూమార్, గోపి,కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.



# ఉద్యోగ విరమణ సందర్భంగా ఘన సన్మానం

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని కానుగుల సత్యవతి స్కూల్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌటుప్పల్ ఉపాధ్యాయురాలు ఉద్యోగంలో ప్రవేశించి 41 సంవత్సరాలు సుదీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ నేడు ఉద్యోగ విరమణ చేయు సందర్భంగా చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఇప్పుడు శ్రీనివాస్ గౌడ్ గారి అధ్యక్షతన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు విచ్చేసి తదనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను భావి భారత పౌరులుగా అధికారులుగా ప్రజాప్రతితులుగా వైద్యులుగా ఇంజనీరుగా తయారుచేసి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వారు, నూతన విద్యా విధానం ద్వారా విద్యా బోధన గావించి విద్యార్థుల మదిలో హృదయాల్లో కొలువైన ఉపాధ్యాయురాలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ శ్రీ చిట్కా నరసింహం 20వ వార్డు కౌన్సిలర్ ఎండి భాష షరీఫ్ రామయ్య గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి మాజీ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాల్యం చలపతి పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ మోడీ సత్తయ్య పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర నాయకులు మేడి యాదయ్య వి బిక్కు చౌటుప్పల్ మండల్ అధ్యక్షులు వర్గాల కిషోర్ ఆవుల యేసు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కానుగుల వెంకటయ్య ఎండి అనుబయ్ బుడిగి బాలకృష్ణ కానూరు శేఖర్,ఎస్. శ్రీశైలం,వి. యాదయ్య, ఎండి. ఎజాస్ పాషా, యు. వెంకటేష్,ఎండి. జమీర్, ఎస్. కృష్ణ, ఏ. రాకేష్ రెడ్డి, బి. మోహన్ రెడ్డి, నర్సిరెడ్డి, ముత్యాలు మరియు కుటుంబ సభ్యులు బంగారుగడ్డ కాలనీవాసులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠినంగా శిక్షిస్తాం

- జనగాం జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

**పాలకుర్తి, విశాలభారతి:** రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రోమోర్ షాపును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ.. రబీ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో త్వరగా విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులను కోరారు. ఇక షాపు ఓనర్లు రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలన్నారు. ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువకు అమ్మితే చర్యలుంటాయని హెచ్చరించారు. ఇక రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట పాలకుర్తి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుడు అజ్మీరా పరుశురాం నాయక్, మండల రెవెన్యూ అధికారి వెంకటేశం, మండల వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి, ఏఈవో ముత్తినేని వెంకటేష్, పోలీస్ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.



# బడిబాట కార్యక్రమం పై నిర్లక్ష్యం వహించవద్దు

- ఎంపీడీవో సయ్యద్ ఇమామ్

**నడిగూడెం, విశాలభారతి:** మండలంలో చేపట్టే బడిబాట,అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమాల పై అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించరాదని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ ఇమామ్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో బడిబాట, అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబంధించిన కార్యక్రమాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల వివరాలు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

# అర్హత లేకుండా ఆయుర్వేదిక్ హాస్పిటల్స్ నిర్వహించొద్దు

- ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడొద్దు..
- నాణ్యత పరిమాణాలతో ఔషధలను ప్రజలకు ఇవ్వాలి..
- ఔషధ హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసి హాస్పిటల్ సీజ్
- రాష్ట్ర ఆయుష్మాన్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ హేమలత



**వనపర్తి విశాల భారతి:** ఇటీవల వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో శ్రీ ధన్వంతరి సాయిరాం ఆయుర్వేధ క్లినిక్ గుట్టుగా నడుపుతున్న నిర్వాహకుడు పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీ చేసి ఆస్పత్రిని సీజ్ చేశారు. ఆయుర్వేదిక్ క్లినిక్ ద్వారా ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలు తండోపతండాలు వచ్చి దీర్ఘకాలిక సమస్యలను చేయించుకోవడంతో నిర్వాహకుడు వారి నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఇట్టి విషయాన్ని రాష్ట్ర ఆయుష్మాన్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో శుక్రవారం రాష్ట్ర ఆయుష్మాన్ అడిషనల్ డైరెక్టర్ హేమలత ఆయుర్వేదిక్ క్లినిక్ ను పరిశీలించి సంబంధించిన ఆయుర్వేదిక్ మెడిసిన్ స్వాధీనం చేసుకుని ల్యాబ్ నమూనాల కోసం పంపారు. పరీక్షల్లో వెలువడే ఫలితాలను బట్టి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని నిర్వాహకుని హెచ్చరించారు. ఆమె వెంట జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ వంశీకృష్ణ, డెమో ఆఫీసర్ చంద్ర య్య, మధు , నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.



# వ్యాపారులు విత్తన చట్టాలను అమలుపరచాలి

- విత్తన చట్టాలకు లోబడి విక్రయాలు చేయాలి
- మండల వ్యవసాయ అధికారి సాయి

**బాల్కొండ,విశాలభారతి:** విత్తన వ్యాపారులు తప్పనిసరిగా విత్తన చట్టాలను అమలు పరచాలని బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండల వ్యవసాయ అధికారి సాయి కృష్ణ విత్తన వ్యాపారులకు సూచించారు. శుక్రవారం మండలం పరిధిలోని పలు ఫర్టిలైజర్ షాపుల్లో భీమ్‌గల్ సిఐ శ్రీనివాస్ తో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సాయి కృష్ణ మాట్లాడుతూ విత్తన వ్యాపారస్తులందరూ విత్తన చట్టాలకు లోబడే విత్తనాల విక్రయాలు నిర్వహించాలని అన్నారు. కొనుగోలుదారులందరికీ తప్పనిసరిగా రసీదులు ఇవ్వాల్సిన బాధ్యత విత్తన వ్యాపారులపై ఉంటుందని తెలిపారు. మండలం పరిధిలో రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.విత్తనాల కృత్రిమ కొరతను నిరోధించడంలో భాగంగా మండల వ్యవసాయ శాఖ అధికారులతో నిరంతరం విత్తన డీలర్ షాపులలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే మండలంలోకి నకిలీ విత్తనాలు ప్రవేశించకుండా పోలీస్,వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీలు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ ఎస్సై హరిబాబు,వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సిహెచ్ లక్పతి,భార్గవ్ పాల్గొన్నారు.

# విత్తనాల అక్రమ రవాణా అడ్డుకట్టకు ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు

- అక్రమ రవాణాకు జిల్లా వ్యాప్తంగా ఐదు చెక్ పోస్టులు ఏర్పాటు
- మండలాల వారిగా విత్తన షాపులను తనిఖీ చేస్తున్న బృందాలు
- జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**వనపర్తి విశాల భారతి:** విత్తనాల అక్రమ రవాణాలను, అక్రమ నిలువలను అడ్డుకోవడానికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తూ ఆకస్మిక తనిఖీల నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తెలిపారు. విత్తనాలు అక్రమ రవాణా జరగకుండా పట్టణంలోని విత్తన గోదంలను పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ...విత్తనాల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, అక్రమ నిలువలు జరగకుండా అడ్డుకోవడానికి రెవెన్యూ, పోలీస్ అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా విత్తన గోడౌన్స్ వద్ద అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానంగా గోడౌన్స్ నందు ఎటువంటి నకిలీ విత్తనాలు లేకుండా విత్తన సంచులను పరిశీలించి తనిఖీ చేస్తరు. నిలువల ప్రతి ఒక్క రాకపోకలను, సమయం, తేదీ, పేరుతో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో నకిలీ విత్తనాలను పూర్తిగా అడ్డుకోవడానికి మండలాల వారీగా వ్యవసాయ అధికారులతో కలిసి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేసి ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు, రైతులు అక్రమ నిలువలపై, రవాణాపై, నకిలీ విత్తన తయారీపై ఎటువంటి సమాచారాన్ని అయినా జిల్లా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.



# అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి

- హనుమంతు జెండాగే యాదాద్రి జిల్లా కలెక్టర్

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని సీడ్స్ డీలర్ల షాపును యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు జండగే ఐఏఎస్ గారు తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగాగౌరవ కలెక్టర్ గారు విత్తనాల షాపుకు సంబంధించిన లైసెన్స్ యొక్క గడువు కాలము, స్టాక్ బోర్డ్ వివరాలుమరియు విత్తనాల పంపిణీ చేసిన కంపెనీల యొక్క పత్రాలను మరియు ఇన్వాయిస్ బిల్లులను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలను డీలర్లను అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా రైతులకు విత్తనము కొన్న తర్వాత ఇచ్చే రసీదును పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధికృత విత్తన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు కొన్న తర్వాత తప్పనిసరిగా రైతు సంతకంతో కూడిన రసీదు తీసుకోవాలని, ఖాళీ విత్తన ప్యాకెట్లను కూడా సీజన్ అమ్మేంతవరకు భద్రపరుచుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో గౌరవ కలెక్టర్ పింటు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డివిజన్ వ్యవసాయ అధికారి బి.దేవ్ సింగ్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ఏఈఓలు పాల్గొన్నారు.




## రాజుపేటలో జోరుగా సారాయి వ్యాపారం

- **సగం ఆంధ్ర సగం తెలంగాణ గొడవలకు కొట్లాటలకు అడ్డ**
- **కన్ను ఎత్తైన చూడని అధికారులు**

**భద్రాచలం, విశాలభారతి:** ఆంధ్ర తెలంగాణ విభజనలో భాగంగా రాజుపేట సగం ఆంధ్రాలో సగం తెలంగాణలో విభజించబడడం జరిగింది. ఈ నేపథ్యంలో ఇక్కడకు సతీష్ గడ్ ఒడిశా ఆంధ్ర నుండి అధిక మొత్తంలో వలస కార్మికులు ఇక్కడ వివిధ రకాల పనుల కోసం అద్దెలకు ఇల్లు తీసుకొని ఉండటం జరుగుతుంది. ఇదే అదునుగా భావించిన స్థానిక వ్యాపారస్తులు నాటు సారాను వివిధ ప్రాంతాల నుంచి కొనుగోలు చేసుకుని రాజపేటలో విక్రయించడం జరుగుతుంది. భద్రాచలంలో ఉన్న చిన్న సన్నకారు కార్మికులు అడ్డ కూలీలు ఇక్కడే నాటు సారాను తాగి రోడ్ల మీద పడిపోవడం దారి నా పోయే వారిని దుర్భసలాడటం గొడవలకు దిగటం వంటి సంఘటనలు పరిపాటిగా మారింది రాజుపేట కార్నర్ లో అడ్డాగా చేసుకొని తాగి వచ్చి బొమ్మ బొరుసు పేకాట వంటి ఆటలను ఆడుతూ గొడవలు పెట్టుకుంటూ కొట్టుకోవడం ఈ ప్రాంతాన్ని అలజడి లేపటం సర్వసాధారణంగా మారింది. గౌరవంగా బ్రతుకుతున్న కుటుంబాలకు ఇది చాలా అంతరాయంగా మారడం బాధాకరమైన విషయం అడిగిన వారిని కొట్టడానికి రావడం రాళ్లురువ్వటం పారిపోవటం వంటి సంఘటనలుగా కో కొల్లలుగా జరుగుతున్నాయి. ఎవరైనా వీరిని ప్రశ్నిస్తే వాళ్లే వాడిని ఎందుకు కొడుతున్నారు అని నిరోధించటం తాగిన వాళ్లను రెచ్చగొట్టడం వంటి సంఘటనలు రాజపేట లో జరగటం ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది నాటు సారా పోసిన వల్లే 100కు డయల్ చేయడం కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో అడిగిన వారిని బెదిరింపులకు గురి చేయటం దారుణమైన అంశాలుగా ఈ ప్రాంతం కనిపిస్తుంది ఇక్కడ బయట నుండి వస్తున్న వలస కూలీలకు స్థానికంగా ఉన్న కొంతమంది డబ్బు ఆశతో వారికి ఇల్లు అద్దెకు ఇవ్వడం జరుగుతుంది ఇదే అదునుగా భావించిన కొంతమంది వారి అండ చూసుకొని కొన్ని అఘాయిత్యాల పాల్పడుతున్నారు.






## డ్రాప్ అవుట్ విద్యార్థులను 100 శాతం పాఠశాలలో చేర్పించాలి

- **బడిబాట కార్యక్రమాన్ని సన్నద్ధంపై అధికారులతో సమీక్ష**
- **జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్..**

**వనపర్తి విశాల భారతి:** ఈ విద్యా సంవత్సరంలో ఏ ఒక్క బడి ఈడు పిల్లలు బడి బయట లేకుండా ప్రతి ఒక్కరికీ పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం ఐ.డి ఓ.సి లోని సమావేశ మందిరంలో బడిబాట కార్యక్రమం సన్నద్ధత పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ...విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, ఎలాంటి భేదభావం లేకుండా చదువుకునే హక్కు ప్రతి ఒక్క పిల్లలకు కల్పించడం జరిగిందన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, ప్రత్యేక పరిస్థితుల ప్రభావం వల్ల కొంత మంది పిల్లలు పాఠశాలలకు వెళ్లకుండా చదువుకు దూరం అవుతారని, అలాంటి వాటిని గుర్తించి పాఠశాలల్లో పేర్లు నమోదు చేయించాలన్నారు. బడిబాట కార్యక్రమం జూన్ 3 నుండి 19 వరకు నిర్వహించడం జరుగుతుందనీ, షెడ్యూల్ ప్రకారం రోజువారీ కార్యక్రమాలు నిర్వహిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఎల్. ఎన్ ప్రోగ్రాం ద్వారా సాధించిన ప్రగతిని గ్రామాల్లో వివరించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉన్న పంచాయతీ సెక్రటరీ, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ ప్రజలు, అంగన్వాడీ కార్యకర్తలతో సమన్వయం చేసుకోవాలని ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం గణనీయంగా పనిచేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులు, మహిళా సమాఖ్య అధ్యక్షులు, యం. ఈ. ఒ లు, మండల మండల అభివృద్ధి అధికారులు, ఎంపీఓ లు, క్లస్టర్ హెడ్మాస్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



## ఆడపిల్ల చదువు దేశానికి వెలుగు

- **ఉపాధి హామీ కూలీలకు బేటి బచావో బేటి పడావో పై అవగాహన**

**వనపర్తి విశాల భారతి:** ఆడపిల్లల చదువు దేశానికి వెలుగు , ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చదివించి ఉద్యోగ అవకాశాలు కలిగే విధంగా ఎదగనిస్తే వారు ఇంటినే కాకుండా రాష్ట్రాన్ని దేశాన్ని పాలించే వారిగా తయారవుతారనీ జిల్లా మహిళా సాధికారత కేంద్రం సభ్యులు అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం వారు శుక్రవారం వనపర్తి జిల్లాలోని రాజపేట ఈదుల బాయి తండాలో ఉపాధి హామీ కూలీలకు బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం వారు మాట్లాడుతూ....ప్రతి ఇంట్లో ఆడపిల్ల ఉండడం వల్ల ఆ ఇల్లు చాలా అందంగా ఉంటుందనీ పేర్కొన్నారు. గ్రామంలో బాల్యవివాహాలు, బాల కార్మికులు, ఎవరైనా చిన్నవయసులోని పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తే 1098, మహిళలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఏ సమయంలోనైనా 181, వృద్ధులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు 14567 ఈ టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టులు శ్రీవాణి, సలోమి, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిట్రసి సుమ, ఉపాధి హామీ కార్మికులు ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## పేదరికంపై యుద్ధానికి చదువే ఆయుధం

**భీమదేవరపల్లి విశాల భారతి** పేదరికంపై యుద్ధానికి చదువే ఆయుధమని ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మణరావు, సిటీ లైబ్రరీ సెక్రెటరీ రవికుమార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో శుక్రవారం కావలసిన బుక్స్ అందించారు. వారు మాట్లాడుతూ 12 లైబ్రరీలను ఏర్పాటు చేసినట్లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను సందర్శిస్తూ విద్యార్థులకు కావలసిన బుక్స్ ను వారు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏదులాపురం తిరుపతి వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



## కరెంట్ కోత.. ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు

**భద్రాచలం, విశాలభారతి:** పట్టణంలో కరెంటు లేకపోవడం వలన రాత్రంతా ప్రజలు ఒక్క పూతతో అనేక ఇబ్బందులు పడ్డారు వడగాలి ఒక్క పూత వల్ల ప్రజలు ఊపిరాడక చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడారు. ఎండాకాలం కావడం వలన కరెంటు కోత ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టం నీ అధికారులు అప్రమత్తమై తక్షణమే సమస్యను పరిష్కరించే విధంగా యాక్షన్ టీం ఉండాలని ఎండాకాలం మండుటెండలు వుక్కపోతలు దృష్టిలో పెట్టుకొని ప్రజలకు కరెంటు అందించే దాంట్లో యుద్ధ ప్రాతిపదికన సమస్య పరిష్కరించబడాలని స్థానికులు తమ గోడును వెళ్లబుచ్చుతున్నారు. పది నిమిషాలు కరెంటు లేకపోతే ప్రాణం పోతున్నట్లు ఉంటుందని అదే తెల్లవారు లేకపోతే పరిస్థితి ఎలా ఉంటదో అధికారులు గమనించాలని ప్రజలు ఆవేదన చెందుతున్నారు ప్రకృతి వైపరీత్యాల వలన జరిగే నష్టాన్ని తక్షణమే పరిష్కరించేటట్లు యాక్షన్ టీం నిరంతరం పనిచేసే విధంగా ఉండాలని పట్టణ ప్రజలు తెలిపారు.



## వీత్తనాల దుకాణాల్లో తనిఖీలు

**భీమదేవరపల్లి విశాల భారతి** వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పలు విత్తనాల దుకాణంలో ఆకస్మితంగా తనిఖీలు నిర్వహించారు. మండలంలోని విత్తనాలు ఎరువుల దుకాణంలో మండల వ్యవసాయ అధికారి ఎండి అఫ్జల్ పాష, తహసిల్దార్ రోకుల ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఆయా దుకాణాలలో ఉన్న విత్తనాలు వివరాలు రైతులకు విక్రయించిన వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి దుకాణంలో ధరల పట్టిక ఏర్పాటు చేయాలని విత్తనాలు ఎరువులను నిర్ణీత ధరలకే రైతులకు విక్రయించాలని అన్నారు. అలాగే దుకాణాల్లో ఉండే విత్తనాల స్టాక్ వివరాలను వ్యవసాయ అధికారికి సమర్పించాలని ఆదేశించారు. రైతులకు తప్పనిసరిగా వాటికి సంబంధించిన బిల్లులను ఇవ్వాలని వాటి వివరాలను నమోదు చేయాలని వారికి తెలిపారు. నకిలీ బూజు విత్తనాలను విక్రయిస్తే తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్ వ్యవసాయ అధికారి కార్యాలయాలలో ఫిర్యాదు చేయాలని రైతులను కోరారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు. వీరితో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహ నాయక్,ఏఎస్ఐ సంపత్, ఏఈఓ నాగరాజు పాల్గొన్నారు.



## ఎల్ ఐసి బ్రాంచ్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరణ

**భద్రాచలం, విశాలభారతి:** భద్రాచలంలో జీవిత బీమా సంస్థకు నూతన బ్రాంచ్ మేనేజర్ గా శుక్రవారం నాడు పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా మేనేజర్ చక్రవర్తికి LIAFI1964 సంస్థ సభ్యులు శాలువా, పుష్పగుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఏజెంట్లను ఉద్దేశించి మేనేజర్ మాట్లాడుతూ తగిన సూచనలు సలహాలు ఇస్తూ అందరు సహకారంతో బ్రాంచ్ మొదటి స్థానంలో ఉంచుటకు నా వంతు కృషి చేస్తానని అన్నారు.



## పి హెచ్ సి లో పొగాకు వ్యతిరేక దినోత్సవం

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని ముల్కనూర్ వంగర ప్రాథమిక కేంద్రాలలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని శుక్రవారం వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది,స్థానిక పోలీసులతో కలిసి గ్రామ ప్రజలతో పొగాకు కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టామేనని, అధికంగా పొగాకు తీసుకోవడం వల్ల శరీర అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డా. రుబీనా డా.రెహమాన్,ముల్కనూర్ పి హెచ్ సి డా. రాజశేఖర్, వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు ,కె ఏల్ న్ స్వామి రాజేశ్వర్ రెడ్డి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలి

- **33 సంవత్సరాలుగా ఇసాక్ ఖాన్ సేవలు భేష్...**
- **ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి..**

**చిగురుమామిడి, విశాల భారతి** పదవి విరమణ పొందిన ఉద్యోగులు సమాజసేవలో భాగస్వామ్యం కావాలని, ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరని చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముది మాణిక్యం గ్రామపంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇసాక్ ఖాన్ పదవి విరమణ వేడుకలను శుక్రవారం మండల పరిషత్ లో ఘనంగా నిర్వహించారు. ఈ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ వినీత రెడ్డి హాజరై మాట్లాడుతూ కార్యదర్శి ఇసాక్ ఖాన్ 10సంవత్సరాలు పట్టు పరిశ్రమలో పట్టు రైతులకు ఎన్నో సేవలు అందించి, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా 23 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించడం గొప్ప విషయం అన్నారు.ఎక్కడ ఎలాంటి రీమార్క్ లేకుండా ఇసాకన్ తన విధులను నిర్వర్తించారని గుర్తు చేశారు. మండల పరిషత్ అధికారులు,సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇసక్ ఖాన్ సేవలను గుర్తు చేశారు.తనకు ఎల్లవేళలా సహకరించిన ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు కార్యదర్శి ఇసాక్ ఖాన్ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఇసాక్ ఖాన్ దంపతులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, సూపర్డెంట్ కాజా మొయినుద్దీన్, గ్రామపంచాయతీ కార్యదర్శులు,పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




## బహిరంగ ప్రదేశాలలో ధూమపానం నిషేదం

- **రూ. 100 నుండి 1000 వరకు జరిమానా**
- **జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి డాక్టర్ కళావతి బాయి**

**మహబూబాబాద్, విశాలభారతి:** సిగరెట్లు, బీడీలు, చుట్టల రూపంలో పొగతాగడం.. పొగాకు ఉత్పత్తులను తినడం ఇప్పుడు చాలా మందికి అలవాటుగా మారిందనీ వీటి వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ హెచ్చరిస్తున్నా కూడా ఈ అలవాటు నుంచి బయటపడటం లేదనీ పొగాకును ఏ రూపంలో తీసుకున్నా అది ఆరోగ్యానికి హానికరమని.. ఇది శరీరంలోని అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి పేర్కొన్నారు ఈరోజు ఐడిఓసిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు వివరించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ప్రతి సంవత్సరం మే 31వ తేదీన 'యాంటీ టొబాకో డే (పొగాకు వ్యతిరేక దినోత్సవం)'ను నిర్వహిస్తోంది. దీన్ని 'ప్రపంచ నో టొబాకో డే' గానూ పిలుస్తారని పొగాకు వాడకం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రమాదాలను మే31న వివిధ కార్యక్రమాల రూపంలో వివరించడం జరుగుతుందని, వరల్డ్ నో టొబాకో డే నిర్వహించాలని 1987 ఏప్రిల్ 7వ తేదీన తీర్మానాన్ని WHO ఆమోదించిందని 1988 మే 31వ తేదీ నుంచి ప్రతి సంవత్సరం 'పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారన్నారు. సమావేశంలో ప్రోగ్రాం అధికారి' డాక్టర్ సుధీర్ రెడ్డి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, , హెల్త్ ఎడ్యు కేటర్ లు, మహేందర్ రెడ్డి, , కేవి రాజు, గీత సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## విత్తనాల షాపు తనిఖీ చేసిన అధికారులు

- **ఎస్సై జి ఉపేందర్ వ్యవసాయ అధికారి బానోతు రామోజీ**

**బయ్యారం, విశాలభారతి:** మండలంలో ఉదయం 11:30 గంటల ప్రాంతంలో వ్యవసాయ శాఖ మరియు పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో విత్తన షాపులో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో బయ్యారం ఎస్సై జి ఉపేందర్ మండల వ్యవసాయ అధికారి బానోతు రామోజీ పాల్గొనడం జరిగినది. తనిఖీలో డెలివరీ చలనాలు, స్టాక్ రిజిస్టర్, ప్రిన్స్ ఫుల్ సర్టిఫికేట్, క్యాష్ బిల్ బుక్ మరియు జీవోటి సర్టిఫికెట్లు అన్నింటిని వెరిఫై చేయడం జరిగినది. ఈ విధంగా ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం, బయ్యారం సుజాత ట్రేడర్స్ బయ్యారం, లక్ష్మీ గణేష్ బయ్యారం, తనిఖీలు నిర్వహించడం జరిగినది. బయ్యారం మండలంలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మిన గాని ఆన్ అథరైజెడ్ కంపెనీ విత్తనాలు గాని, మొబైల్ వాహనాల ద్వారా కానీ, హ్యాండ్ టు హ్యాండ్ సేల్స్ విత్తనాలు అమ్మినట్లయితే క్రిమినల్ కేసులు మరియు పీడీ యాక్ట్ లు పెట్టడానికి కూడా వెనకాడమని ఎస్సై జి ఉపేందర్ షాపు యజమానులకు చెప్పడం జరిగినది. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి సీడ్ యాక్ట్ ప్రకారం గా లైసెన్సులు రద్దు చేస్తామని చెప్పారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్

శనివారం,
01.06.2024
హైదరాబాద్



# ఇరుముడి కట్టిన అంజన్న స్వాములు

- పండితులు నరేష్ శర్మ

**దేవరుప్పుల, విశాలభారతి:** సింగరాజు పల్లి గ్రామంలో హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన హనుమాన్ భక్తులు 41 రోజులు దీక్ష చేపట్టి దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మాల విరమణ పండితులతో ఇరుముడి కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు నరేష్ శర్మ 108 అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. వివిధ ఫలాల, పూలతో , ప్రత్యేక పూజలు భక్తులు రామ నామ స్మరణ చేస్తూ ఇరుముడి కట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 108 అష్టోత్తర శత ఘటాభిషేకం చేస్తూ ఇరుముడి కట్టడం వలన అంజన్న స్వామి ఇరుముడిలో లీనమైపోతాడు ఆ ఇరుముడి తీసుకొని మీరు మందిరం కి వెళ్లి ఇరుముడి సమర్పించడం వలన ఇరుముడిలో లీనమైన ఆంజనేయస్వామిని దేవాలయంలో సమర్పించారు. తదనంతరం మాల విరమణ విరమించుకున్నట్టు అన్నారు. వ్యక్తులు మాట్లాడుతూ 41 రోజు ఆంజనేయ స్వామి కి పూజలు నిర్వహించి మేమంతా మా కుటుంబం గురించే కాక గ్రామం ఆంజనేయస్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని, గొడ్డు గోదా సల్లంగా ఉండాలని, ఆ స్వామి కృపతో అందరూ బాగుండాలని తోవ్వపంటి పోతుంటే తోడై ఉండాలి, బాట పంటి పోతుంటే భయం కాకుండా చూడాలి, వేడు కున్నామన్నారు. కార్యక్రమంలో దీకొండ. విష్ణు, జటంగి. చిన్న వీరయ్య, పరశురాములు, వినయ్, పడకంటి. బ్రహ్మచారి, బిక్షపతి జోగు.అర్జున్, విక్రం, దామోదర్, చందు, వీరేష్, ఆదర్శ్, స్వామి, శ్రీశైలం, నందగోపాల్, రాజు, నోముల సతీష్, ఆటికం నరేష్, సింహాద్రి, మరియు గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కూకట్ పల్లి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

- పార్టీ కండువా కప్పి స్వాగతించిన బండి రమేష్

**విశాలభారతి,కూకట్ పల్లి:** కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరేందుకు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం ఒక వైపు, అభివృద్ధి, సంక్షేమంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది అన్నారు.ఫతేనగర్ డివిజన్ స్థానిక నాయకులు అబ్దుల్ బాకీ, శైలేష్ యాదవ్ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ నగర్ కు చెందిన శ్రీనివాస్ యాదవ్ దుర్గయ్య , కృష్ణారెడ్డి , రామచంద్ర, రాములు,హరి ప్రసాద్,నరేందర్,రవి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ బండి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరికలు పరంపర కొనసాగుతుందన్నారు.సేవా భావంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని పార్టీ అక్కున చేర్చుకుంటుందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింతగా బలోపేతం చేస్తామన్నారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్యలు..ట్రాఫిక్,100 పడకల ఆసుపత్రి విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం ఉందన్నారు. అందరి సహకారంతో కూకట్పల్లి నియోజకవర్గాన్ని ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి,ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి,డివిజన్ ప్రెసిడెంట్ కుక్కల రమేష్,లక్ష్మణ్ ,శేఖర్, రాములు,తదితరులు పాల్గొన్నారు.



# ఆచార్య దార్ల వెంకటేశ్వర్ రావు సేవలు ప్రశంసనీయం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ(హెచ్ సియు)తెలుగు శాఖ అధ్యక్షులుగా గత మూడేళ్ల కాలంలో తెలుగు శాఖ అభివృద్ధి,విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని శాఖాధ్యక్షులుగా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు చేసిన సేవలు ప్రసంశనీయమని పలువురు అధ్యాపకులు పేర్కొన్నారు. శుక్రవారంతో తన పదవీకాలం పూర్తయిన సందర్భంగా అధ్యాపకులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అభినందన సభను ఏర్పాటు చేశారు.ఒక వైపు శాఖాధ్యక్షులుగా తన విధులను నిర్వర్తిస్తూనే, మరొకవైపు పాఠాలు చెప్తూ, పరిశోధన చేయిస్తూ, వ్యక్తిగతంగా తాను రచనా వ్యాసంగాన్ని, సాహిత్య కార్యక్రమాల్ని కొనసాగించిన కార్యదక్షులుగా ఆచార్య దార్ల ను ఆచార్య గోనానాయక్ ప్రసంగిస్తూ వ్యాఖ్యానించారు. తెలుగు శాఖతో తనకు మూడు శతాబ్దాల పాటు అనుబంధం ఉందనీ,ఆచార్యులు కొత్తపల్లి వీరభద్రరావు,జి.వి. సుబ్రహ్మణ్యం,ముదిగొండ వీరభద్రయ్య, బేతవోలు రామబ్రహ్మం వంటి గొప్పవాళ్ళు శాఖాధ్యక్షులుగా పనిచేసిన వరుసలో ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పని చేసి, చక్కని సమర్థుడని పేరు తెచ్చుకున్నారని మానవీయ శాస్త్రాల విభాగం పీఠాధిపతి ఆచార్య జంధ్యాల ప్రభాకరరావు పేర్కొన్నారు. కరోనా సమయంలో శాఖాధ్యక్షులుగా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పదవీ బాధ్యతలు స్వీకరించారు.తన కాలంలో ఐదుగురు నూతన అధ్యాపకుల నియామకం జరిగింది. ఆన్లైన్ నుండి ఆఫ్లైన్ తరగతులు జరుపుకొనే సంధికాలంలో అధ్యక్షులుగా ఆచార్య దార్ల చక్కని సమన్వయంతో పనిచేశారని అధ్యాపకులు తెలిపారు.ఈ సందర్భంగా ఆచార్య దార్లను ఘనంగా సత్కరించారు. శనివారం నుండి నూతన శాఖాధ్యక్షులుగా కొనసాగబోయే ఆచార్య పిల్లలమర్రి రాములుకి ఆచార్య జంధ్యాల ప్రభాకరరావు, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు శాఖాధ్యక్షుల నియామక పత్రాన్ని అందించారు. తన విధులనేవి ఉద్యోగంలో భాగమేననీ, ఆ పదవిలో ఉన్న వారెవరైనా అందరి సహకారం వల్లనే శాఖను అభివృద్ధిపథంలో నడిపించడం సాధ్యమౌతుందని, తనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య డి.విజయలక్ష్మి, ఆచార్య వంగరి త్రివేణి, డా.బి. తిరుపతి, డా.బి.భుజంగరెడ్డి, డా.పి.విజయ్ కుమార్, డా.బి.లత, స్వాతి, దయాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి;** యాచారం మండలంలోని నందివనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ 200001 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు శుక్రవారం సాయి శరణం గార్డెన్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 23 సంవత్సరాల అనంతరం కలుసుకున్న బాల్య మిత్రులు ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకున్నారు. అప్పటి మధుర స్మృతులను గుర్తు చేశారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. నాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఇరవై ఏళ్ల తర్వాత కలయిక జరగడంతో పాఠశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకూ సందడిగా గడిపారు.

# రైతాంగానికి కావలసిన మందులు అందుబాటులో ఉంచాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్



**సూర్యాపేట, విశాలభారతి**: రైతాంగానికి కావలసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు వికాస్ బి ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నందున రైతులు పంట వేసేందుకు సంసిద్ధులు అవుతున్నారని, ప్రభుత్వం నాణ్యమైనవిత్తనాలు,ఎరువులు,పురుగుల మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి ఏటా మార్కెట్ లో నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతులు అనేక విధాలుగా ఆర్థికంగా నష్టపోతున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ విత్తనాలు లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు ఫర్టిలైజర్స్ షాపులపై దాడులు నిర్వహించి నకిలీ విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు అమ్ముతున్న డీలర్లపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని కోరారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న దృశ్య ప్రభుత్వం వెంటనే రైతు బంధు నిధులు రైతుల అకౌంట్ ల లో జమ చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జి. నాగయ్య, మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు,పారేపల్లి శేఖర్ రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 550 మంది రోగులకు అన్నదానం నిర్వహణ

**హైదరాబాద్, విశాలభారతి:** టిఎన్జిఒస్ యూనియన్, జిల్లా అధ్యక్షులు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్.ఎస్.ఎమ్. హుస్సేని ఆధ్వర్యంలో ఈరోజు ఎం.ఎన్.జ్.క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో సుమారు నిరుపేద 550 రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మహమ్మారి రోగమైన క్యాన్సర్ బారిన పడ్డ పేద రోగులకు అన్నదాన సహాయం చేయడం దేవుడు తనకిచ్చిన గొప్ప వరం, కీర్తిశేషులు అయిన తల్లిదండ్రుల పేరు మిద కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు కాని, సహాయం చేస్తున్న కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు కె.ఆర్ రాజ్ కుమార్, ముహమ్మద్ అబ్దుల్ ముజీబ్, వైదిక్ శాస్త్ర, బొల్లిగిద్ద శంకర్, ముఖీం ఖురేషి, ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్, మొహమ్మద్ ముస్తఫా షరీఫ్ , చంద్రశేఖర్ పాల్గొన్నారు



# సుదీర్ఘకాలం సేవలు అందించడం అభినందనీయం

- రాహుల్ హెగ్డే ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట

**సూర్యాపేట, విశాలభారతి:** ఉద్యోగ విరమణ చేసినటువంటి అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ నాగేందర్ రావు దంపతులను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శుక్రవారం జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ సన్మానించారు.నాగేందర్ కి వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలీసు డిపార్ట్మెంట్ నందు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం అని, అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఎ ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఏవో మంజు భార్గవి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సభ్యులు అంజన్ రెడ్డి, వెంకయ్య, డిపివో సిబ్బంది, ఉద్యోగవిరమణ పొందిన నాగేందర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రైవేటు కాలేజీల్లో షురూ అయిన ఫీజుల బాదుడు

- ఫీజుల మాటున యదేచ్చగా దోపిడి
- ప్రతి సంవత్సరం 25-40 శాతం పెంపు
- కనీస వసతులు లేక విద్యార్థుల అవస్థలు-పట్టించుకోని యాజమాన్యం



**ఎల్బీనగర్ విశాలభారతి :** నగరంలోని ప్రైవేట్ జూనియర్ కాలేజీల్లో ఫీజుల బాదుడు రోజు రోజుకి పెరుగుతుంది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుండడంతో తల్లితండ్రుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేసేందుకు కాలేజీలు సిద్ధమయ్యాయి. జూన్ 1న ఇంటర్ తరగతులు కానుండడంతో పలు కాలేజీల యాజమాన్యాలు ట్యూషన్ ఫీజు, ఇతర ఫీజుల పేరుట ఇప్పటికే దోపిడీ ప్రారంభించాయి. నగరంలోని టాప్ ఇంజనీరింగ్ కాలేజీలు ఫీజులను మించి ఇంటర్మీడియట్ ఫీజులు ఉన్నాయి అంటే ప్రైవేటు జూనియర్ కాలేజీల దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు ఇష్టరాజ్యాంగ ఫీజులు వసూళ్లు హైదరాబాద్ మేడ్చల్ లో 350 కి పైగా కార్పొరేట్ ప్రైవేట్ కాలేజీలు ఉ
న్నాయి. వాటిలో ఫైర్ సేఫ్టీ కనీస వసతులు లేని కాలేజీలు అధికంగా ఉన్నాయి. అయినప్పటికీ తమ కాలేజీలలో బెస్ట్ క్వాలిటీ ఉందని ప్రకటనలిస్తు ప్రతి ఏడాది 20 నుంచి 40 శాతం ఫీజులు పెంచుతున్నరు. ప్రారంభానికి ముందే 30 నుంచి 50 శాతం డబ్బులు చెల్లించాలని హుకుం జారీ చేస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలకి పాల్పడుతున్న ప్రైవేటు కాలేజీలపైన ప్రభుత్వం దృష్టి పెట్టి ఇలాంటి చర్యలకు పాల్పడకుండా చూడాలని నేషనల్ బంజారా మిషన్ ఇండియా ఉపాధ్యక్షులు సేవాలాల్ బావూజీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.




# రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

- ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ

**బయ్యారం, విశాలభారతి:** అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కల్తీ విత్తనాలు ఎరువులు అమ్మే కంపెనీల పై చర్య తీసుకోవాలని, రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని, పండించిన అన్ని రకాల ధాన్యాలకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు స్థానిక మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ మాట్లాడుతూ.. లాభాలే లక్ష్యంగా పనిచేసే ప్రైవేటు విత్తన కంపెనీలు రైతాంగానికి కల్తీ ఇవి నాణ్యతలేని విత్తనాలు అధిక ధరలకు అంటగడుతున్నారని అన్నారు. ప్యాకెట్ ధర 864 ఉండగా 1500 నుంచి 2000 వరకు అమ్ముతున్నారని ఇట్లా అమ్మే వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు గైకొనలేదని అన్నారు. లక్షల ఖర్చు పెట్టి మిర్చి పత్తి వరి పంటలు పండిస్తున్న ఖర్చులకు కూడా రావడం లేదని మూలిగే నక్కపై తాటి పండు చందంగా రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటుండగా పాలకవర్గాలు చోద్యం చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు 15 నాటికి అమలు చేస్తామని చెప్పడం సరికాదని అన్నారు. ఈసారి వర్షాలు పడ్డాయని ఋతుపవనాలు ముందుగానే వచ్చే విధంగా ఉన్నాయని రెండు లక్షల రుణమాఫీ చేయడం జూన్లో చేయడంవలన రైతుల సమస్యలు పరిష్కారం కావడానికి వీలవుతుందని అన్నారు మాట తప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన సరిగా లేదని అన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామగిరి బిక్షం, బానోత్ నరసింహ, ఉపాధ్యక్షుడు పూనం లింగన్న, సహాయ కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు పార్టీ సబ్ డివిజన్ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు, ఏఐకేఎంఎస్ మండల నాయకులు పాయం సమ్మయ్య, గంగారం బిక్షం, గుండెబోయిన లింగమల్లు, బీరెడ్డి సంగన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ పొగాకు వ్యతిరేక గోడపత్రిక ఆవిష్కరణ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముద్రించిన గోడ పత్రికను మాదాపూర్ అదనపు ఉప పోలీసు కమీషనర్ ఎస్. జయరాం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించి, ప్రజల్లో చైతన్యం కలిగించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం 1988 మే 31నుండి ఒక నినాదంతో నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ సంవత్సరం నినాదం పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించడం అనే నినాదంతో నిర్వహిస్తున్నారని తెలిపారు.పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల 18 రకాల క్యాన్సర్ లకు గురవడంతో పాటు గుండె జబ్బులు, టీబీ, ఊపిరితిత్తులు, అల్సర్, ఉదరకోశ వ్యాధులు, కిడ్నీ, మధుమేహం, దంత, నోటివ్యాధుల లాంటి వాటి బారిన పడతారని పేర్కొన్నారు. పొగాకు ఉత్పత్తుల వల్ల ప్రజల ఆరోగ్యానికి, సమాజానికి, పర్యావరణానికి,హాని కలుగుతుందని, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందన్నారు. తద్వారా జీవన ప్రమాణం తగ్గుతుందని యువతి యువకులలో ఈ ఉత్పత్తుల వినియోగం వల్ల నపుంసకత్వం పెరిగి, సంతానోత్పత్తి సామర్థ్యం కోల్పోతున్నారని, తాజా నివేదికలు తెలియజేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణి సాంబశివరావు, జనార్ధన్, పాలం శ్రీను, ధర్మసాగర్,జీవి. రావు, బాలన్న, శ్రీమతి నేమాని విశ్వశాంతి, జీకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- పాఠశాలల్లో అనుమతి లేకుండా పాఠశాలలలో బుక్స్, యూనిఫామ్స్ అమ్మకాలు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు
- త్వరలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నాకు సిద్ధమవుతాం
- ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్



**ఇబ్రహీంపట్నం ,విశాలభారతి:** ఇబ్రహీంపట్నం డివిజన్ లో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు గుర్తింపు లేకుండా చెలామణి అవుతున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు లేకుండా పాఠశాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి లక్షల్లో డబ్బులు వసూలు విద్యాసంస్థల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. పలుమార్లు విద్యాశాఖ అధికారులు వద్దకు విషయాన్ని తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కుతూ కార్పొరేట్ శక్తులు వాళ్ళకి ఇష్టం వచ్చిన ఫీజులు చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. విద్య తో వ్యాపారం చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందనన్నారు. విద్యాశాఖ అధికారులు పట్టించుకోని వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇబ్రహీంపట్నం డివిజన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కార్పొరేట్ , ప్రైవేట్ పాఠశాలల ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.




# విద్యా సంస్థలో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తేవాలి

- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే చట్టానికి రూపకల్పన చేయాలి
- విద్యారంగంలో వ్యాపార ధోరణి ప్రమాదకరం
- జస్టిస్ బి చంద్రకూమార్

**హైదరాబాద్, విశాలభారతి:** భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు నియంత్రణ చట్టం ఆవశ్యకత అనే అంశంపై, చట్ట సాధనకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్.మూర్తి అధ్యక్షతన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు గా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి బి చంద్రకూమార్ లు మాట్లడారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ కోసం వచ్చే అసెంబ్లీ సమావేశాలలో చట్టం ప్రవేశ పెట్టి ఫీజులను నియంత్రణ చేయాలని అన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలో చాలా చోట్ల అనుమతులు లేకుండా సిబిఎస్ఇ, ఐ.బి.ఐసిఎస్ఇ, ఐజీసిఎస్ఇ ,లాంటి పేర్లతో నూతన కర్కులమ్ పేరుతో లక్షలాది రూపాయలు ఫీజులు దండుకుంటున్నాయి. కనీసం ప్రమాణాలు పాటించకుండా, ధనార్జన ధ్యేయంగా పనిచేస్తున్నారు. ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయులకు ట్రైనింగ్ ఇచ్చి, ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించి, నిధులు ఇచ్చి బాగుపర్చితె ప్రభుత్వ విద్యాసంస్థల ముందు ఎంత పెద్ద కార్పోరేట్ అయినా నిలబడవని అన్నారు. ప్రైవేట్ వర్సిటీలు, ఉన్నత విద్యా సంస్థలకు ఉన్న ఫీ రెగ్యులేషన్ పాఠశాల విద్యలో ఎందుకుండవని ప్రశ్నించారు. పాఠశాల విద్యలో కూడా ఫీజులను నియంత్రణ చేయడానికి చట్టం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే అసెంబ్లీలో ఈ చట్టం ప్రవేశ పెట్టి అమలు పర్చాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాపని నాగరాజు, పుట్టా లక్ష్మణ్, మణికంఠ, రజనీకాంత్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు మమత, కిరణ్, శంకర్, లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
6
శనివారం,
01.06.2024
హైదరాబాద్
vishalabharathi Telugu Daily




## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లాంచ్ చేసిన జబర్దస్త్ రాకింగ్ రాకేశ్ 'కేసీఆర్' పాట

జబర్దస్త్ ఫేమ్ రాకింగ్ రాకేశ్ హీరోగా తెరకెక్కిన కేసీఆర్ (కేశవ చంద్ర రమావత్ ) సినిమాలోని తెలంగాణ తేజం పాటను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవిష్కరించారు. గోరేటి వెంకన్న అద్భుతంగా రచించిన ఈ పాటని చరణ్ అర్జున్ కంపోజ్ చేశారు. 'పదగతులు స్వరజతులు పల్లవించిన నేల.. తేనె తీయని వీణ రాగాల తెలగాణ... ద్విపద దరువుల నేల.. యక్ష జ్ఞానపు శాల.. సింగిడై పొంగిందిరా తెలగాణ.. తంగెడై పూసిందిరా'' అంటూ సాగిన లిరిక్స్ పవర్ ఫుల్, ఇన్స్ ప్రెషనల్ గా వున్నాయి. సింగర్ మను, కల్పన, గోరేటి వెంకన్న కలసి అద్భుతంగా ఆలపించిన ఈ పాట అందరిలో ఉత్తేజాన్ని కలిగిస్తోంది. పాట ఆవిష్కరణ సందర్భంగా సంగీత దర్శకుడు చరణ్ అర్జున్, యాంకర్ జోర్దార్ సుజాత, సింగర్ విహా,గీత రచయిత సంజయ్ మహేష్ లు , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కలిశారు. ఈ పాట గురించి రాకింగ్ రాకేష్ ను కెసిఆర్ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ పాట ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ దీవకొండ దామొదర్ రావు, ప్రణాలిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్,ఎమ్మెల్సీ ,మాజీ స్పీకర్ మధుసుధన చారి ,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్,బీఆర్ఎస్ నాయకులు మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఫౌండర్ రాఘువ తదితరులు పాల్గొన్నారు.



## 'దేవకీ నందన వాసుదేవ' నుంచి జై బోలో కృష్ణ సాంగ్ రిలీజ్

మ్యూజికల్ ప్రమోషన్లలో భాగంగా సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా సెకెండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ' మేకర్స్ సెకెండ్ సింగిల్ జై బోలో కృష్ణ పాటతో ముందుకొచ్చారు. డివైన్ వైబ్స్ గల ఈ పాటని సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా విడుదల చేశారు. టైటిల్ సూచించినట్లు జై బోలో కృష్ణ జన్మాష్టమి స్పెషల్ సాంగ్. ఇందులో హీరో తన బ్యాచ్‌తో కలిసి పండుగ సెలబ్రేట్ చేసుకోవడం అలరించింది. భీమ్స్ సిసిరోలియో ఎనర్జిటిక్ బీట్ లతో ఆకట్టుకునే ఫుట్ ట్యాపింగ్ నంబర్‌ను స్కోర్ చేశాడు. రఘురామ్ అడ్వకేట్ రాసిన లిరిక్స్ హీరో క్యారెక్టర్ ని అద్భుతంగా ప్రజెంట్ చేశాయి. స్వరాగ్ కీర్తన్ సూపర్బ్ సింగింగ్ తో పాటకు ఎక్స్ట్రా ఎనర్జీని అందించాడు. యష్ మాస్టర్ కొరియోగ్రఫీ చేసారు. అశోక్ గల్లా డ్యాన్స్ కూల్ అండ్ ఎలిగెంట్ గా వుంది. విజువల్స్ వైబ్రెంట్ , గ్రాండ్ గా వున్నాయి. ఇది సినిమా ఆల్బమ్‌లోని మరో చార్ట్ బస్టర్ సాంగ్ కానుంది.

# మాళవికకి నిరాశ?



కోలీవుడ్ లో పాపులరైన మాళవిక మోహనన్ తదుపరి రాజా సాబ్ చిత్రంతో టాలీవుడ్ లో అడుగుపెడుతున్న సంగతి తెలిసిందే. బహుభాషల్లో రాణించాలని తపన పడుతోంది ఈ బ్యూటీ. ఆస్కార్ నామినేటెడ్ ఫిల్మ్ మేకర్ మజిద్ మజిదీ దర్శకత్వం వహించిన థ్రిల్లర్ `బియాండ్ ది క్లౌడ్స్` (2017)లో తన అద్భుత నటనతో అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించిన మాళవిక ఇటీవల కమర్షియల్ చిత్రాల్లో నటిస్తోంది. ఫిలింఫేర్ ఉత్తమ డెబ్యూ అవార్డు సహా స్టార్ స్క్రీన్ అవార్డ్స్‌లో ఉత్తమ నటి (క్రిటిక్స్) పురస్కారాలు గెలుచుకుంది. అలాగే సూపర్ స్టార్ రజనీకాంత్‌తో పెట్టా (2019) నుండి వాణిజ్యపరంగా విజయవంతమైన అనేక తమిళ చిత్రాలలో నటించింది. తదుపరి `యుధ్రా` చిత్రంతో హిందీలోకి అడుగుపెట్టనుంది. ప్రభాస్ సరసన రాజాసాబ్ తెలుగులో తన తొలి చిత్రం. ఇది ఇంకా విడుదలకు రావాల్సి ఉంది. మాళవిక ఇన్నేళ్ల విజయవంతమైన కెరీర్ గురించి ప్రస్థావిస్తూ... విజయానికి తాను పటించే మంత్రాన్ని అభిమానుల కోసం షేర్ చేసుకుంది. జయాపజయాలను బ్యాలెన్స్ చేయడం.. మీకు మీరే నిజాయితీగా ఉండటం.. మిమ్మల్ని జీవితాంతం సజీవంగా ముందుకు తీసుకువెళుతుంది`` అని మాళవిక వ్యాఖ్యానించింది. తాజాగా ది వర్డ్ మ్యాగజైన్ కవర్ షూట్ లో పాల్గొన్న మాళవిక వైట్ అండ్ వైట్ డిజైనర్ లుక్ లో కనిపించి ఆశ్చర్యపరిచింది. సాంప్రదాయం మేళవించిన వెస్ట్రన్ స్టైల్ ఈ డిజైనర్ లుక్ లో కనిపించింది. ఇక ఫ్యాషన్ అండ్ ట్రెండ్స్ గురించి ప్రస్థావిస్తూ.. వ్యక్తిగత శైలి విషయంలో భారతీయ వస్త్రాలంకరణనుంచి ప్రేరణ పొందానని తెలిపింది. దక్షిణ భారతీయురాలిగా.. నేను కేరళ, తమిళనాడులోని విజువల్ ప్యాలెట్‌ని ఆస్వాధించాను... ఆలయ ఆభరణాలు, కంజీవరం చీరలు, ఆఫ్-వైట్, బంగారం వంటి షేడ్స్ ఉన్న దుస్తులు... సాంప్రదాయ పాశ్చాత్య సౌందర్యాన్ని కలిపే దుస్తులను ధరించడం నాకు చాలా ఇష్టం... అని తెలిపింది.

## గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి"కి ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన సంతోషాన్ని కలిగిస్తోంది

### కథానాయకుడు విశ్వక్ సేన్, దర్శకుడు కృష్ణ చైతన్య



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన చిత్రం "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి". శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నుమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటించారు. ప్రముఖ స్వరకర్త యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అన్ని వర్గాల నుంచి ఈ సినిమాకి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన స్పందన వస్తోంది. కథా నేపథ్యం కొత్తగా ఉందని, ఎమోషనల్ సన్నివేశాలు కట్టిపడేశాయని ప్రేక్షకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన కథానాయకుడు విశ్వక్ సేన్, దర్శకుడు కృష్ణ చైతన్య తమ సంతోషాన్ని పంచుకున్నారు. విశ్వక్ సేన్ మాట్లాడుతూ... తెలుగు ప్రేక్షకులు థియేటర్లలో సినిమాలను ఆదరించడంలో ఎప్పుడూ ముందుంటారు. దేశంలోనే వసూళ్ల పరంగా మనం ముందున్నాం. అయితే కొన్ని రోజులుగా థియేటర్ల దగ్గర సందడి లేదు. కొంత విరామం తరువాత మళ్ళీ మా సినిమా కోసం ప్రేక్షకులు థియేటర్ల బాట పట్టడం ఎంతో ఆనందంగా ఉంది. 'గామి', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ఇలా విశ్వక్ సేన్ సినిమాల ఎంపిక వైవిధ్యంగా ఉందని ప్రశంసలు రావడం ఆనందంగా ఉంది. ఏదైనా ఛాలెంజింగ్ గా ఉంటేనే చేస్తాను. ఇక ముందు కూడా ఇలాగే ప్రేక్షకులకు కొత్తదనం ఉన్న సినిమాలను అందిస్తానని తెలుపుతున్నాను. సినిమాకి వస్తున్న స్పందన పట్ల చాలా హ్యాపీగా ఉన్నాము. త్వరలో సక్సెస్ మీట్ ను నిర్వహిస్తాము. దర్శకుడు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన పట్ల చాలా సంతోషంగా ఉన్నాము. యువత యాక్షన్ సన్నివేశాలను, డైలాగ్స్ ని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తుంది. సెకండాఫ్ లో ఎమోషనల్ సన్నివేశాలను బాగా కనెక్ట్ అయ్యామని చెబుతుంటే.. ఎంతో సంతోషం కలిగింది. బాలకృష్ణ గారు, వారి కుటుంబం సినిమా చాలా బాగుందని అభినందించడం.. మాటల్లో చెప్పలేని ఆనందాన్ని కలిగించింది. అన్ని ఏరియాలకు చెందిన డిస్ట్రిబ్యూటర్ల నుంచి ఫోన్లు రావడం హ్యాపీగా ఉంది. ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుందని, మంచి వసూళ్లు వస్తున్నాయని ఎందరో డిస్ట్రిబ్యూటర్లు ఫోన్లు చేసి తెలిపారు.



## నటిగా నా కల నిజమైందని భావిస్తున్నాను - : నటి శర్వారి

బాలీవుడ్‌లో రూపొందుతోన్న అతి పెద్ద ఫ్రాంచైజీలలో భాగమైన నేటితరం నటిగా బాలీవుడ్ రైజింగ్ స్టార్ శర్వారి అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. దినేష్ విజన్స్ హారర్ కామెడీతో పాటు ఆదిత్య చోప్రా యష్‌రాజ్ ఫిల్మ్స్ యూనివర్స్ రూపొందిస్తోన్న స్పై యూనివర్స్‌లో భాగమవుతున్నారు. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్‌తో ఆమె స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. దినేష్ విజన్ యొక్క హారర్ కామెడీ ఫ్రాంచైజీ ముంజ్యాలో శర్వారి నటిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 7న రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "మన ఇండస్ట్రీలో అతి పెద్ద సినీ ప్రముఖులతో నేను భాగం అవుతున్నాను. నాకు అవకాశం కలిగించిన మన దర్శకులు, నిర్మాతలకు దన్యవాదాలు. అయితే ఈ స్థాయికి చేరుకోవటానికి నేను చాలా కష్టపడ్డాను. దినేష్ విజన్ గారి హారర్ కామెడీ యూనివర్స్‌తో పాటు ఆదిత్య చోప్రాగారి యష్ రాజ్ ఫిల్మ్స్ రూపొందిస్తోన్న స్పై థ్రిల్లర్‌లో నటించటంతో నటిగా నా కల నేరవేరింది. నేను ఇప్పటి వరకు ఓ సినిమానే చేశాను. అయితే న్యూ టాలెంట్‌ను గుర్తించటంలో ఎప్పడూ ముందుండే ఇండస్ట్రీ నాకు ఇంత మంచి అవకాశాలను కల్పించటంపై నాకెంతో థ్రిల్లింగ్‌గా ఉంది. పెద్ద సంస్థలు చేస్తోన్న ఫ్రాంచైజీల్లో పెద్ద సూపర్‌స్టార్స్ ఉంటారు. ఇలాంటి వాటిలో నేను భాగం కావటం అనేది నేను చేసిన పనికి దొరికిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నాను. " అన్నారు. దేశంలోని అగ్ర దర్శకులు, నిర్మాతలు శర్వారిని తమ చిత్రాల్లోకి ఎంపిక చేసుకోవటం అనేది ఆమెలోని నైపుణ్యాన్ని గుర్తించిన దానికి నిదర్శనంగా చెప్పొచ్చు. శర్వారి నేటి తరానికి చెందిన స్టార్స్‌లో బెస్ట్‌గా ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు. ముంజ్యా చిత్రంతో పాటు యష్‌రాజ్ ఫిల్మ్స్ చేస్తోన్న స్పై యూనివర్స్ చిత్రంతో పాటు మరో మాస్టర్ ఫిల్మ్ మేకర్ నిఖిల్ అద్వానీ సైతం ఆయన తెరకెక్కించబోతున్న వేద చిత్రంలోనూ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శర్వారి స్పందిస్తూ 'నటనలో అత్యుత్తమ ప్రతిభను కనపరిచిన మన నటీనటులంటే నాకెంతో ఇష్టం, గౌరవం. వాళ్లలాగానే నేను కూడా నటిగా మంచి పేరుని సంపాదించు కోవాలనుకుంటున్నాను. ఇంత పెద్ద ఫ్రాంచైజీల్లో నేను భాగం కావటం ఆనందంగా ఉంది. అలాగే నాలో నటిగా మరింత బాధ్యతను పెంచింది. వీటి వల్ల ప్రేక్షకులకు మరింత చేరువ అవుతాను. దీని వల్ల నటిగా నేనింకా మంచి ప్రదర్శనను కనపరచటానికి స్ఫూర్తినిస్తుందని భావిస్తున్నాను. అలాగే నన్ను నేను నటిగా మెరుగుపరుచుకోవటానికి ఉపయోగపడుతుంది" అన్నారు.

## 'మనమే' లో నా క్యారెక్టర్ డిఫరెంట్‌గా వుంటుంది



డైనమిక్ హీరో శర్వానంద్ తన ల్యాండ్‌మార్క్ 35వ మూవీ 'మనమే' తో హోల్సమ్ ఎంటర్ టైన్మెంట్ ని అందించడానికి రెడీగా వున్నారు. ఈ చిత్రంలో కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై రామ్‌సే స్టూడియోస్ ప్రొడక్షన్ లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేశాయి. 'మనమే' జూన్ 7న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ కృతి శెట్టి మూవీ విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. ఇందులో నా క్యారెక్టర్ పేరు సుభద్ర. ఇప్పటి వరకూ నేను చేసిన క్యారెక్టర్స్ కి డిఫరెంట్ గా వుంటుంది. నాకు చాలా కొత్తగా వుంటుంది. ఇప్పటివరకూ క్యూట్, సాఫ్ట్, బబ్లీ క్యారెక్టర్స్ చేశాను. కానీ ఈ క్యారెక్టర్ చాలా స్ట్రిక్ట్ గా వుంటుంది. షూటింగ్ సమయంలో డైరెక్టర్ శ్రీరామ్ గారిని ఇంత స్ట్రిక్ట్ గా వుంటుందా?! అని చాలా సార్లు అడిగాను. ఆయన అంత స్ట్రిక్ట్ గా కావాలని చెప్పారు. ఆయన విజన్ ని ఫాలో అయ్యాను. పర్శనల్ గా నాకు పెద్ద కోపం రాదు. పెద్దగా అరవను. చాలా కామ్ గా వుంటాను. సుభద్ర క్యారెక్టర్ నాకు పూర్తిగా కొత్త. మనమే స్ట్రాంగ్ ఎమోషన్ కనెక్ట్ వున్న ఎంటర్‌టైనింగ్ ఫిల్మ్. ఇందులో వండర్ ఫుల్ కిడ్, పేరెంట్ ఎమోషన్ వుంది. అది గ్లోబల్ ఆడియన్స్ కి కనెక్ట్ అవుతుంది. ఈ సినిమా మా ముగ్గురి క్యారెక్టర్స్ చుట్టూ వుంటుంది. అందుకే మనమే అనే పేరు పెట్టాం. ఇది పెర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్. అందరికీ కనెక్ట్ అవుతుంది. ప్రతి సీన్ లో ఎంటర్ టైన్మెంట్ వుంటుంది. నాకు ప్రిన్సెస్ క్యారెక్టర్స్ చేయడం ఇష్టం. బాహుబలి లో అనుష్క గారి లాంటి క్యారెక్టర్స్. అలాగే యాక్షన్ , మార్షల్ ఆర్ట్స్ బ్యాక్ డ్రాప్ వున్న రోల్స్ చేయాలని వుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.